

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 ఏప్రిల్ 2024 12 పేజీలు




# అపర భద్రాద్రిలో నేడు శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం

- సీతారాముల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి
- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న కలెక్టర్



**సూర్య, ఇల్లందకుంట**

వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి గురువారం నాడు పునర్వసు నక్షత్రము కర్కాటక లగ్నంలో అభి జిత్ ముహూర్తంలో త్రేతాయుగంలో శ్రీరాముడు జన్మించి, అదే చైత్ర శుద్ధ నవమి నాడే శ్రీ సీతారాముల కళ్యాణం కూడా జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగల లో శ్రీరామనవమి ఒకటి. ఈ పండగను ప్రతి సంవత్సరం శ్రీరాముడు జన్మించిన రోజైన చైత్ర శుద్ధ నవమిన జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీరామనవమి రోజున రాముడికి ప్రత్యేక పూజలు చేసి, శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొని రామ మంత్రాలను జపించడం వల్ల సకల పాపాలు తొలగిపోవడమే కాకుండా అనారోగ్యం నుంచి కూడా ఉపశమనం లభిస్తుందని భక్తుల విశ్వాసం. "రామ" అనే రెండక్షరాలను జపించడం వల్ల మనలో ఏకాగ్రత పెరిగి ఆధ్యాత్మిక రంగంపై ఆసక్తి పెరిగేలా చేస్తుందని పండితులు చెబుతున్నారు.

2 లో..







## మూడో తరంతో ఆగదు నాలుగో తరాన్ని తీసుకువస్తారు

- దళితులకు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీనే
- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**సూర్య మంథని**

పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం కుటుంబం మూడో తరంతో ఆపదని నాలుగో తరాన్ని కూడా తీసుకువస్తారని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం రోజు మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ (మిగతా 2లో)



## సీతారాముల కళ్యాణం చూద్దము రారండి

**సూర్య వేములవాడ టౌన్**

- రాజన్న ఆలయంలో నేడే రాముని లగ్గం
- కళ్యాణానికి ముస్తాబైన రాజన్న ఆలయం

2 లో..



## గుడి చెరువు పనులు వేగంగా పూర్తి చేయాలి

2 లో..

**సూర్య వేములవాడ టౌన్**

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- కొనసాగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన



## స్కూల్ వ్యాన్ కింద పడి చిన్నారి మృతి

**సూర్య మల్యాల**

మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో మంగళవారం స్కూల్ వ్యాన్ కింద పడి ఎండి అరిబా (18 నెలలు) అనే చిన్నారి మృతి చెందింది. చిన్నారి అన్నను సరస్వతి విద్యానికేతన్ స్కూల్ వ్యాన్ ఎక్కించడానికి అమ్మతో వ్యాన్ వద్దకు వెళ్ళగా డ్రైవర్ గమనించకుండా వ్యాన్ ముందుకు తీసుకువెళ్లగావ్యాన్ కింద పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. చిన్నారి తండ్రి రజాక్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ విషయం స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఘటనస్థలాన్ని పరిశీలించారు. స్కూల్ వ్యాన్ డ్రైవర్ ఎనగందుల రవీందర్ అతి వేగంగా నడపడంతో (మిగతా 2లో)



# అపర భద్రాద్రిలో నేడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**ఉత్సవాల ఏర్పాట్లు :**
శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని కన్నులారా తిలకించడానికి జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు తమ ఇళ్ల నుండి తెచ్చుకున్న ముత్యాలు పసుపు బియ్యాన్ని స్వామివారికి అక్షింతల రూపంలో సమర్పించుకుంటారు. కావున భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి అభిషేక్ మహంతి, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు సకల సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. ఈ ఆలయ చరిత్ర రామాయణంతో ముడిపడి ఉండడం విశేషం. త్రేతాయుగంలో రాముడు, లక్ష్మణుడు , సీతమ్మ తల్లి అరణ్యవాసం చేస్తూ ఇక్కడ సేద తీరుతున్న సమయంలో తన తండ్రి దశరథ మహారాజు మరణ వార్త తెలిసి శ్రీరాముడు ఈ ప్రదేశంలో తన తండ్రికి శ్రాద్ధ కర్మలు జరిపించారని పండితులు చెబుతున్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఇల్లందకుంట రాములోరు మోక్షరాముడిగా నిత్యం ఉత్తరముక దర్శనంతో భక్తకోటిని అనుగ్రహిస్తూ పూజలందుకుంటున్నారు. ఈ పవిత్ర ప్రదేశంలో కొలువైన రాములోరి కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు జమ్మికుంట రైస్, రా రైస్, పారా బాయిల్డ్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళ్యాణం, పెద్దరథం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు.

**ఆలయ విశేషాలు:**
ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆలయ ప్రాంగణంలో శివాలయం, మహా రాజ గోపురం, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, రామకోటి స్థూపం, అద్దాల మేడ , స్వామి వారి కళ్యాణ మండపం, బేతాళ స్వామి దేవాలయం ఎదుర్కోళ్ల మండపం చిన్న రథం పెద్దరథం కోనేరు లాంటి ప్రదేశాలు ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఆహ్లాదాన్నిస్థాయి.

**భారీ బందోబస్తు :**
స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి వచ్చే వివిఐపీలకు, విఐపి లకు , భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో జమ్మికుంట హుజురాబాద్ రూరల్ సిఐ లు, ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ ఇతర సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**బ్రహ్మోత్సవాల వివరాలు**
- ఈనెల 17 ఉదయం 9 గంటలకు ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట.. ఉదయం 10 గంటలకు ఎదుర్కొల్లు, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం, రాత్రి 9 గంటలకు వాహన సేవ
- 18న ఉదయం 10 గంటలకు స్వామి వారి పట్టాభిషేకం, సువర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వత్సవం ప్రారంభం
- 19న రాత్రి 9 గంటలకు గరుడ వాహన సేవ
- 20న రాత్రి 9 గంటలకు హనుమత్ వాహన సేవ
- 21న రాత్రి 9 గంటలకు గజవాహన సేవ
- 22న సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వత్సవం ముగింపు, రాత్రి 9 గంటలకు అశ్వవాహన సేవ , దోపోత్సవం.
- 23న సాయంత్రం 6 గంటలకు శకటోత్సవం, సూర్య రథోత్సవం( చిన్న రథం)
- 24న సాయంత్రం ఏడు గంటలకు స్వామివారు చంద్ర రథోత్సవం( పెద్ద రథం) మీదకు వస్తారు.
- 25 మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామి వార్ల దర్శనం, సేవల అనంతరం తిరుమాడ వీధుల్లో చంద్ర రథోత్సవం( పెద్దరతం ఊరేగింపు, రాత్రి 7 గంటలకు మహా పూర్ణ హంతి, మహా కుంభ సంప్రోక్షణ.
- 26న ఉదయం 9 గంటలకు అష్టోత్తర శత (108) కళాశాభిషేకం, చక్ర స్నానం , రాత్రి 9 గంటలకు ద్వాదశరాధన , పుష్పయాగం( నాఖబలి).
- 27న రాత్రి 7 గంటలకు సప్త వరణాల ఏకాంత సేవ

# గుడి చెరువు పనులు వేగంగా పూర్తి చేయాలి

**సూర్య వేములవాడ టౌన్**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి స్వామి గుడి చెరువు అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ చెరువులో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనులు, సుందరంగా, ఆకర్షణీయంగా సంప్రదాయ బద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. పిల్లల ఆట స్థలాలు, వాకింగ్ ఏరియా, ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ రానున్న జూన్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. గుత్తేదారు పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని, లేదంటే కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్ట్ పెట్టాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు. సూర్య నమస్కారాలు, ఇతర విగ్రహాలకు పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయని, రంజాన్ , వరుస సెలవుల కారణంగా పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం అక్కడి నుంచి గుడి చెరువు ఆవరణలో కొనసాగుతున్న శివార్చన స్టేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని ఆలయ ఈఈకి కలెక్టర్ సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో వేములవాడ మున్సిపల్ ఆద్వర్యంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పార్క్ ను కలెక్టర్ పరిశీలించారు. పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు, అలాగే మొక్కలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టమ్, బెంచీలు, వివిధ రకాల ఆర్ట్స్ వేయనున్నారు. ఈ పనులు వచ్చే నెల వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**చెరువులు ఆక్రమణకు గురికావద్దు**
వేములవాడ పరిధిలోని చెరువులను గుర్తించి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, వాటికి హద్దులు పెట్టాలని రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, టూరిజం డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సారీ, ఆలయ ఈఈ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఉక్కు పాదం

**- అక్రమ ఇసుక లారీల పట్టివేత కేసులు నమోదు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలపై కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైబి ఓంకార్ యాదవ్ ఉక్కు పాదం మోపుతున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి, కిష్టంపేట్, మీర్జంపేట్ గ్రామాలకు పక్కనగల మానేరు వాగు నుండి అక్రమ దారులు రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను పట్టణాలకు తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. మానేరు నుండి రాత్రి వేళల్లో ఒకే చోట ట్రాక్టర్లు ద్వారా ఇసుకను డంపు చేసి గుట్టుచప్పుడు కాకుండా లారీల ద్వారా హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్ తదితర పట్టణాలకు తరలిస్తున్నారు. మానేరు నది పరివాహక ప్రాంతాల శివారు గ్రామాల నుండి అక్రమ ఇసుక



రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. తరచూ ఇసుక లారీలు పొలాలకు వెళ్లే రహదారుల వెంట వెళ్లడంతో పొలాల వద్ద పైపులైన్లు దెబ్బతింటున్నాయని, రహదారులు చెడిపోతున్నాయని, ముఖ్యంగా ఇసుక ఇష్టం వచ్చినట్లు లోతుగా తీయడం వల్ల భూగర్భ జలాలు ఎండిపోయి తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై దృష్టి సారించిన కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ యాదవ్ ఇటీవల పెద్దరాతు పల్లిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్న లారీలను, సోమవారం మల్యాల గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలను పట్టుకొని కేసులు నమోదు చేశారు. లారీలతోపాటు లారీలు నింపడానికి వినియోగిస్తున్న జెసిబిలను సైతం అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ సందర్భంగా మానేరు పరివాహక ప్రాంత రైతులు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ యాదవ్ ను



అభినందిస్తున్నారు.

**ఎవరిని ఉపేక్షించేది లేదు.**
**- బి ఓంకార్ యాదవ్ కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై**



మానేరు వాగు పరివాహక ప్రాంతము నుండి ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ అవసరాల నిమిత్తమే ఇసుకను వాడుకోవాలి. దీనినే ఆసరాగా తీసుకుని అక్రమంగా లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక దందా చేస్తే కఠినమైన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.

# సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి

**సూర్య వేములవాడ టౌన్**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర వారి ఆలయంలో నేడు సీతారాముల కళ్యాణం జరగనుంది. కళ్యాణానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగులో రాజన్న ఆలయం విరజిల్లుతుంది. ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అనుబంధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ గెస్ట్ హౌస్ ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో రాములోరి కళ్యాణం జరగనుంది. కళ్యాణానికి ఆలయాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. బుధవారం మధ్యాహ్నం 11 59 నిమిషాల నుండి శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం భక్తోత్సవం నిర్వహించబడును. కళ్యాణానికి జోగినులు, శివపార్వుతులు, భక్తులు కళ్యాణానికి అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

**శ్రీరామనవమి సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు**
నేడు శ్రీరామ నవమి సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి వంచ అవనిషత్తుల రుద్రాభిషేకం పరివార దేవతార్చనలు చేస్తారు అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వేద మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండుగగా నిర్వహిస్తారు

# స్కూల్ వ్యాన్ కింద పడి చిన్నారి మృతి

**(మొదటి పేజి తరువాయి)**

ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు మృతి చెందిన చిన్నారి తల్లి ఎండి హసీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్కూల్ డ్రైవర్ రవీందర్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు

# మూడో తరంతో ఆగదు నాలుగో తరాన్ని తీసుకువస్తరు

**(మొదటి పేజి తరువాయి)**

నియోజకవర్గ ఇంచార్జీ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో తాత తండ్రి పోటీ చేసి పాలించారని, మళ్లీ వారసుడిని తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. వారసత్వం ఇంతటితో ఆగదని మళ్లీ ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి కొడుకును సైతం నిలబెడుతారని ఆయన వివరించారు. రాష్ట్రంలో మూడు ఎంపీ రిజర్వ్ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ సముచిత ప్రాధాన్యత ఇచ్చి రెండు మాదిగ సామాజికవర్గం, ఒకటి మాల సామాజికవర్గానికి కేటాయిస్తే కాంగ్రెస్‌పార్టీ మాత్రం ఏ ఒక్కటికి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించలేదని, దళితులకు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్‌పార్టీనే అని ఆయన అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కాకా వారసుడు గడ్డం వంశీని కాంగ్రెస్‌పార్టీ బరిలో ఉంచిందని, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి వంశీని గెలిపిస్తే కేవలం సండే మాత్రమే సమయం ఇస్తాడని ఆయన వివరించారు. వంశీ వ్యాపారవేత్త కావడంతో ఎక్కువగా కార్పోరేట్ స్థాయి పట్టు ఉంటుందని, ఆయన ఆఫీసులకే పరిమితం అవుతాడని ఆస్తుల లెక్కలు చూసుకోవాల్సి ఉంటుందని అన్నారు. కానీ తనకు ఈ ప్రాంతంపై పట్టు ఉందని, ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా ఆందుబాటులో ఉంటూ ఆపద వస్తే ఆదుకుంటానని ఆయన అన్నారు. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారికి అవకాశం ఇస్తే మన కష్టాలు వారికి ఎలా తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ మాదేనని, ఎవరికి ఎంత కావాలంటే అంత ఇస్తామనే వాళ్లకు ఇక్కడి నుంచి మనం అధికారం ఇస్తే ఎక్కడో ఆస్తులు కూడబెట్టు కుంటారని ఆయన అన్నారు. రెండు మూడునెలలకోసారి ఇలా వచ్చి అలా వెళ్లిపోతారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి కానీ ఎవరు ఏం చేశారని ప్రజలు గుర్తించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిపార్టీ ఒక చరిత్ర ఉన్నపార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న పార్టీలో ఉన్నామనే విషయాన్ని ప్రతి కార్యకర్త గమనించాలనిఅన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం కావాలో గుర్తించి అన్ని వర్గాలను ఆదుకున్న పార్టీ మనదేనని, ప్రజలగుండెల్లో మనం చేసిన కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంకంటే గొప్పగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తదని మార్పుకోరుకున్న ప్రజలు కాంగ్రెస్‌కు అదికారం ఇస్తే నాలుగు నెలల్లోనే ప్రభుత్వ పనితీరు ప్రజలకు అర్థం అయిందని, రాష్ట్రంలో నాలుగు నెలలుగా ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. సాగునీరు లేక రైతులు, ఉద్యోగ అవకా శాలు లేక యువకులు, కార్మికులు, మత్స్యకారులు, గొల్లకుర్మలు ఇలా అన్ని వర్గాల ప్రజలు బాధలో ఉన్నారని అన్నారు. ఈనాడు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు, పథకాలను, కేసీఆర్ పనితీరును ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు.కొప్పుల ఈశ్వర్ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఆయన గెలుపు మంథని నియోజకవర్గ మలుపు అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు. అలాగే ఈనెల 19న పెద్దపల్లిలో కొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రశ్నించే గొంతుక వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

**- మాజీ ఎమ్మెల్యే సుంకె**

**సూర్య, చొప్పదండి**



పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. చొప్పదండి పట్టణంలో బిఆరెస్ పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రతి కార్యకర్త సైనికుల లాగా పని చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ నయా పైసా పని అయిన చేశాడా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయంలో లబ్ధి పొందిన లబ్ధిదారులను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తారన్నారని, ఆ తులం బంగారం ఏమైందన్నారు. 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధి పొందిన లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి మేము ఓట్లు అడుగే హక్కు మాకే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీ కూడా మీరు అమలు చేయలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ అన్నారు ఇప్పటివరకు రుణమాఫీ చేసిన నాధుడే లేడన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరవును తేచ్చిందన్నారు. ఈ సమావేశంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాచర్ల వినయ్ కుమార్, మండల బిఆరెస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కరెడ్డి, సిపెల్లి గంగయ్య, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ శాతవాహన లయన్స్ క్లబ్ ద్వారా అన్నదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గోల్డెన్ శాతవాహన లయన్స్ క్లబ్ సెక్రటరీ మానువాడ శంకర్ కూతురు శ్రీవిద్య జన్మదినం సందర్భంగా కరీంనగర్ అంధుల పాఠశాలలో అన్నదానం పండ్ల పంపిణీ చేయ డం జరిగింది. లయన్స్ క్లబ్ ఆశయాలు పర్యావరణము, ఆకలి తీర్చుట మధుమేహ నివారణ, నేత్ర పరిరక్షణ. అందులో భాగంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కినపల్లి అజయ్, కార్యదర్శి మానువాడ శంకర్, కోశాధికారి ననువాల గిరిధర్ రావు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి రాములు, మార్కెటింగ్ కోఆర్డినేటర్ పాశం నరసింహారెడ్డి, సభ్యులు మాన్వాడ వనజ, గోనె చంద్రారెడ్డి, మాచర్ల కిషోర్ గౌడ్, బిరుదుల ప్రవీణ్, శాతవాహన కాలనీ అధ్యక్షులు కస్తూరి మదన్మోహన్ ,లయన్స్ క్లబ్ సెకండ్ ప్రెసిడెంట్ గంగాడి ప్రకాష్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు తారు వేయకుంటే ఆమరణ నిరాహారదీక్ష చేస్తాం

**- మంద శ్రీనివాస్ గ్రామ సొసైటీ అధ్యక్షుడు**

**సూర్య చిగురు మామిడి**



సుందరగిరి నుండి గాగిరెడ్డిపల్లి మీదుగా ఇందుర్తి వరకు 19 కోట్ల రూపాయల తో డబుల్ రోడ్ కొరకు నిధులు మంజూరు కావడంతో సబందిత కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి కంకర పోసి మధ్యంతరంగా పనులు ఆఫ్ చేసి వెళ్లిపోవడంతో గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాహనాలు నడుస్తుంటే వెలువడే దుమ్ము ధూళితో ప్రజలు నానా ఇబ్బంది తో పాటు అనారోగ్య పాలవుతున్నారు ఈ గ్రామాల గుండా నిత్యం వందలాది స్కూల్ పిల్లలు కాలేజీ పిల్లలు వాహనదారులు బండ్లు వెళ్లాల్సి ఉండగా నిత్యం ప్రమాదాలు జరుగు తున్నాయి అనిత అధికారులను అడిగినప్పటికీ కూడా ఎలాంటి సమాధానం లేకుండా పోయింది, ఈ వారం రోజుల్లో తారు రోడ్డు వేయకపోతే గ్రామస్తులతో కలిసి అమర నిరాహార దీక్ష చేపడతామన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎం.ఐ.ఎం నేత వాజుద్దీన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ యం.ఐ.యం నేత వాజుద్దీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నివాసంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పిసిసి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాజుద్దీన్ కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.

## ఎదులాపూర్ లో వైద్య శిబిరం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎదులాపూర్ లో ప్రభుత్వ దావఖాన ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించినట్లు డాక్టర్ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఎండలు బాగా ఉన్నందున వ్యవసాయ పనులకు వెళ్లేవారు ఉదయం 10 గంటలకు ఇంటికి చేరుకోవాలని వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన, ఎంపీ ఓ గోవర్ధన్, హెచ్ఈఓ లక్ష్మణ్, ఏఎన్ఎం కవిత ,ఆశా వర్కర్ జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి కౌన్సిలర్ శ్రీపతి నరేష్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు హైదరాబాద్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో శ్రీపతి నరేష్ చేరారు ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ వొడతల ప్రణవ్ బాబు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి పత్తి కృష్ణా రెడ్డి గూడెపు సారంగపాణి దేశిని కోటి ములుగురి సదయ్య గడ్డం దీక్షిత్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు

## 23 లోగా బదిలీ అయిన టీచర్లను రిలీవ్ చేయాలి

**- తెలంగాణ టీచర్స్ యూనియన్**



**సూర్య, హుజురాబాద్**

2023 లో జరిగిన బదిలీల్లో బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న స్కూల్ అసిస్టెంట్ లను ఈనెల 23 లోగా రిలీవ్ చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకొండ నరసింహస్వామి అన్నారు. మంగళవారం హుజురాబాద్ లో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండల శాఖల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ బదిలీలల్లో చాలా మంది ఉపాధ్యాయులు రిలీవ్ చేయబడకుండా ఉన్నారని, తద్వారా సుదూర ప్రాంతాల్లో విధులు నిర్వహించడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం బదిలీకాబడి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను విద్యా సంవత్సరం చివరి పని దినం అయిన ఏప్రిల్ 23వ తేదీన రిలీవ్ చేస్తూ వారు బదిలీ అయిన పాఠశాలలో విధుల్లో చేరుటకు తగిన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తాళ్ల తిరుపతి, పొద్దుటూరి కిషన్ రెడ్డి, దేవోజు నాగరాజు, కర్ర గోపి, తోట వేణుగోపాల్, దానంపల్లి శ్రీనివాస్, పత్తెం శ్రీనివాస్, కొండాల్ రెడ్డి, జయశ్రీ, డి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి పెళ్ళికి వంట పాత్రలు అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సానియా పెళ్లికి మంగళవారం వంట పాత్రలను సీనియర్ జర్నలిస్టు ఆధ్వర్యంలో సానియా తల్లికి అందజేశారు. ఈ నెల 21న పెళ్లి ఉండగా ఉమ్మడి కరీంనగర్ మైనార్టీ పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం యువజన పెళ్లిలకు సహాయం చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా రిటైర్డ్ సీఐ షేర్ అలీ ని సంప్రదించగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వధువుకు వంట పాత్రలు అందజేస్తామని తెలియజేసి కమాన్ పూర్ పంపించారు. దీంతో ఆ వంట పాత్రలను సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు సతీష్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రఫీ, అస్గర్ అందజేశారు.

## సీతారామ కళ్యాణంకి సర్వం సిద్ధం

**సూర్య, హుజురాబాద్**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం హుజురాబాద్ పట్టణంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలకు వివిధ దేవాలయాల్లో ఆలయ ధర్మకర్తలు సర్వం సిద్ధం చేశారు. పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో, పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్దగల పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయాల్లో కళ్యాణ మహోత్సవాలకు దేవాలయాలను సుందరంగా అలంకరించారు. పందిళ్లను వేసి భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదానం సైతం నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తిరునగరి తిరుమలేష్, శ్రీధర్ ఆచార్యులు, ధర్మకర్తలు క్యాస చక్రధర్ లు తెలిపారు.

## అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్ లో గ్రాడ్యువేషన్ పత్రాల బహుకరణ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రాథమిక విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని మరియు వారికి అవగహన కల్పించడానికై అన్ని రకాలుగా సమాచారం అందించాలని తద్వారా వారికి విషయాల సులభంగా అర్థమవుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కిసాన్నగర్ లోని అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్లో యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ డే పేరుతో నిర్వహింపబడిన ప్రశంస పత్రాల పంపీణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాలుగా సమాచారం అందించాలని,వారికి పరిశోధ నాత్మంగా సమాచారం అందించి ఆసక్తి పెంపొదించాలని కోరారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, స్టోరీస్, పజల్స్, వివిధ ఫన్నీ గేమ్స్ కార్యక్రమానికి వన్నె తెచ్చా యి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్వగృహంలో ఘనంగా ఎదుర్కోళ్ల మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీ సీతారామ చంద్రస్వామి ఆశిస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని, లోకకళ్యాణా ర్థమై వివిధ పూజా కార్యక్రమాలను చేపట్టి ఆటంకాలు లేని జీవితాన్ని అనుభవించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక క్రిస్టియన్ కాలనీ వారి స్వగృహంలో శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన ఎదుర్కోళ్ళ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి కోదండరామాలయం కార్యకర్తలు, రుత్వికులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలపించిన పలు ఎదుర్కోలు పాటలు, రాముని కళ్యాణ ఘట్టం వివరణ చాలా స్ఫూర్తి నింపిది. కార్యక్రమనంతరం విచ్చేసిన వారందరికి తీర్థ ప్రసాదాలు పంపీణీ చేశారు.

## 20న హుజురాబాద్ కు మందకృష్ణ రాక

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 20వ తేదీ శనివారం రోజున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ హుజురాబాద్ పట్టణానికి రానున్నారని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ఇంజం వెంకటస్వామి అన్నారు. మంగళవారం హుజురాబాద్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం తునికి వసంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ యువసేన, మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, దేవునూరి రవీందర్, బొరగాల రాజ్ కుమార్, మొలుగూరి ప్రభాకర్, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వరి దాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**సూర్య జగిత్యాల**

రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుక రావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం జగిత్యాల గ్రామీణ మండలం లోని తాటిపెల్లి గ్రామంలో ఐ.కే.పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సమస్యలు వచ్చినపుడు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 8187 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయ వచ్చని అన్నారు. రైతులు తీసుక వచ్చిన వరి ధాన్యం తేమ శాతం ను కలెక్టర్ పరిశీలించారు. వేసవి కాలంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుక వచ్చిన వరి పంట వివరాలను రికార్డ్ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు షేడ్ (నీడ), త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. వరి ధాన్యం ధరలు, టోల్ ఫ్రీ నెంబర్ తెలిసే విధంగా బోర్డ్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా



గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతిరాం, జగిత్యాల రూరల్ తహశీల్దార్ రామ్ మోహన్, ఐ.కే.పి. సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికి ,స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట జెడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్, ఎంపీటీసీ గడికుప్పుల మాధురి గోపాల్ రెడ్డి, భక్తులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండల బి అర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మండపంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీర్పూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బి అర్ ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్,ఎన్నికల ఇంచార్జి, మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్,మాజీ ఎంపీపీ కొలుముల రమణ,మాజీ మండల అధ్యక్షులు ముక్క వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు రామచంద్రం గౌడ్,మెరుగు రాజేశం,సుధాకర్,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేసి జీవన్ రెడ్డిని గెలిపించికుందాం

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**

**సూర్య జగిత్యాల**



కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అందరం కలిసికట్టుగా పనిచేసి నిజామాబాద్ ఎంపీగా తాటిపర్తి జీవన్ రెడ్డి ని గెలిపించు కుందామని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని 47, 48 వార్డుల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కార్యకర్త , జీవన్ రెడ్డికి అన్న, తమ్ముడిలాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జీవనన్న గళాన్ని పార్లమెంటులో వినిపించే విధంగా అలాగే నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలకు సేవ చేసే విధంగా జీవన్ రెడ్డి గెలుపుకు మనమందరం కష్టపడి పనిచేయాలని జ్యోతి కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, గిరి నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**సూర్య మల్లాపూర్**



మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మొగిలిపేట్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ కిరణ్ కుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మొగిలిపేట గ్రామానికి చెందిన మామిడి నర్సయ్య వనిత దంపతులు వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. నర్సయ్య(34) గత కొంత కాలంగా మద్యానికి బానిసై అనారోగ్యానికి గురయ్యాడు. ఆరోగ్యం క్షీణించడంతో మద్యం మానేయకుండా అతిగా తీసుకునేవాడు. ఇదే క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంటి రేకుల షెడ్డులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి కూతురు, కొడుకు వున్నారు. మృతుడి భార్య వనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 37 వ వార్డులో మంగళవారం ఇంటింటికి బిజెపి ప్రచారాన్ని నిర్వహించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా .బోగ శ్రావణి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కార్యదర్శి మ్యాకల లక్ష్మి, ఉపాధ్యక్షులు పవన్ సింగ్,గాదాసు రాజేందర్, మల్లీశ్వరి,సింగం పద్మ,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్ట మమత,పుష్పారెడ్డి,గడ్డల లక్ష్మి,భానుప్రియ, మధురిమ,సోమ లక్ష్మి,కవిత, సీనియర్ న్యాయవాది మ్యాదరి అశోక్, కాసేటి తిరుపతి, ఇట్యాల రాము, బడే శంకర్, మామిడాల రాజగోపాల్, చిట్యాల రమేష్, గుండేటి గోపి, పల్లికొండ భాస్కర్ మహిళా మోర్చా నాయకురాలు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్న జగిత్యాల జిల్లా జట్టులు

**సూర్య జగిత్యాల**



ఈనెల 25 నుండి 27 వరకు డిపిఎస్ స్కూల్ మియాపూర్ లో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొను జగిత్యాల జిల్లా బాల- బాలికల జట్లను ఎంపిక చేశామని జిల్లా కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో బాలుర జట్టు- మంజునాథ్, శ్రీ చరణ్, అభినవ్, అఖిల్, రామ్ చరణ్, ప్రీతం, రోహన్, బి .శ్రీ చరణ్, రాహుల్, వర్షిత్, సాకేత్, సాయి శ్రీ గ్నేష్, బాలికల జట్టు- శరణ్య, వర్షిత, అక్షిత, శరణ్య, సంజన, సహస్ర, అర్చన, సుధాన్వి, హారిక, పూజ, కీర్తన, సమీక్ష లు ఎంపికైనరని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ ప్రసాద్, నిరంజన్, రవికుమార్, కృష్ణ ప్రసాద్, అజయ్ బాబు, వేణు, రాజ్ కుమార్, శశి, మంగ, విజ్ఞాన్, శ్రీరామ్, సామంత్, హరీష్ పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీకి శిక్షణ

**సూర్య జగిత్యాల**



అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ విధి విధానాలపైన శిక్షణ కార్యక్రమం జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరములో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల ప్రత్యేక అధికారి బోనగిరి నరేష్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఆదర్శ పాఠశాల కమిటీల బాధ్యతలు, వారు చేపట్టవలసిన పనుల ప్రధాన్యత వివరించారు. త్రాగు నీరు, మరుగు దొడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం, పాక్షిక మరమ్మతులు చేపట్టాలని, మధ్యాహ్న భోజన నిర్వహణ, విద్యార్థులకు యూనిఫామ్ పంపిణి తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులు, కమిటి చైర్మన్, సభ్యుల సహకారంతో సజావుగా నిర్వహణ చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, కమీషనర్ అనిల్ బాబు, అర్బన్, రూరల్ ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్స్ మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, ఎంపివో రవిబాబు, ఏఈలు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఏపీఎం గంగాధర్, సిసిలు, వివోలు, మెప్మా డిఎంసి సునీత, టిఎంసి రజిత, సివో రాధ, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నగదు పట్టివేత

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రాఘవపేట్ గ్రామంలో మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుం డగా రూ.98వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. రాఘవపేట్ గ్రామానికి చెందిన ఎడ్ల గణేష్ ద్విచక్ర వాహనం పై ఎలాంటి ఆదారాలు లేకుండా నగదు తీసుకెళ్తుండగా స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు. ఎలక్షన్ కోడ్ వున్నందున ప్రజలు 50వేల పైబడిన నగదుకు, ఆభరణాలకు తప్పకుండా రసీదులు, ఆదారాలు వుండాలని లేని యెడల సీజ్ చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇక్కడ కానిస్టేబుల్ రాజేష్ వున్నారు.

## తక్కలపల్లిలో ఎన్నికల ప్రచారం షురూ

**సూర్య మల్యాల**



ఎన్నికల ప్రచారం షురూ అయింది బిజెపి కి ఓటు వేసి బండి సంజయ్ ను ఎంపీగా గెలిపించాలని తక్కలపల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూసారపు మౌనిక్ కందుల వినోద్ బండారు సాగర్ భూసారపు అశ్విత్ ముద్దం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో.. ఓటరే కీలకం

**- రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి - తహసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామోహన చారి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ జహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి లు కోరారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఆర్డీఓ గంగయ్య ఆదేశాల మేరకు తహసీల్దార్ జాహెద్ పాషా ఓటు హక్కు ప్రాముఖ్యత పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఓటు హక్కు ప్రాముఖ్యత పై ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బిఎల్ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు, మహిళ స్వసక్తి సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై సాంస్కృతి కళాకారుల పాటల ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యతను



వివరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి లు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా గ్రామంలో బి ఎల్ వో లు పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. మండలంలో వంద శాతం పోలింగ్ జరిగే విధంగా అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పద్ధతి ఆయుధం లాంటిదని దానికి ఉన్న శక్తి వెలకట్ట లేనిదని ప్రజాస్వామ్య మార్పుకు వజ్రాయుధంగా సామాన్యులు శాసించే శక్తి గల ఏకైక ఆయుధం ఓటు హక్కు అన్నారు. ఓటు హక్కు కలిగిన వారంతా సుపరి పాలన కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మీ ఓటు హక్కు ద్వారా మన భవిష్యత్తు రూపకర్తలైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవచ్చు అన్నారు. ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా మంచి నాయకునికి ఓటు వేసి ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన్ చారి ఎంపీఓ గోవర్ధన్, డిప్యూటీ తాహసిల్దార్ ధీరజ్, ఆర్ ఐ ఉదయశ్రీ, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, ఉపాధ్యాయులు సత్య ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, రాజు ,అన్వర్, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, సీసీలు, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## భజన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భక్తులతో కలిసి భజన కార్యక్రమం పాల్గొని పాటలను పాడారు. రాజాపూర్ గ్రామంలోని నూతన శ్రీ భక్తాంజనేయ స్వామి నూతనంగా నిర్మించారు. దీనిలో భాగంగా గత నాలుగు రోజులుగా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. చివరి రోజు ప్రతిష్టాపన పూర్తి కావడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో టెంకాయ సమర్పించి స్వామివారి వద్ద ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులు ఆలయంలో భజన చేస్తుండగా వారితో కూర్చొని భజన కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే ఆలయ కమిటీ వారు ముకుంద రాజన్న గడ్డి రమేష్ లు శ్రీధర్ బాబును శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైనాల తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు కటకం రవీందర్‌తోపాటు పక్క జనులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తీసుకురండి మెరుగైన వైద్యం చేయిద్దాం

**సూర్య సెంటినరీ కాలనీ**



జంగిలి అంజిని హైదరాబాదుకు తీసుకురావాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కుటుంబ సభ్యులకు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జంగిలి కనకయ్య తమ్ముని కుమారుడు కాంగ్రెస్ కార్యకర్త అయిన జంగిలి అంజి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. తలకు తీవ్ర గాయాలయ్యాయి దీంతో అతని కరీంనగర్ ఆస్పత్రికి తరలించి గతంలో చికిత్స చేయించారు .ప్రస్తుతం అతను కోమా నుండి పూర్తిగా కోలుకోకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తీసుకురావాలని అచట మెరుగైన వైద్యం చేపిద్దామని తెలిపారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఈ ఆపద వచ్చిన అర్ధరాత్రి అయిన తనతో పాటు తన సోదరుడు శీను బాబు అందుబాటులో ఉండి సహాయం అందిస్తామని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు పిడుగు శంకర్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎం ఏ రఫిక్ మతిన్ ఖాన్ వడ్లకొండ మల్లేష్ జంగిలి గట్టయ్య జంగిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాద్యతలు చేపట్టిన శ్రీనివాస్....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ లెవెల్ కన్సల్టివ్ కమిటీ మెంబర్గా మండలం లోని చీకురాయి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టారు. తన పదవికి సహకరించిన రాష్ట్ర అధ్య క్షులు కిషన్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాసం వెంకటేశ్వర్లు , పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి , పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రాజేందర్కు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారపు పర్వతాలు , ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి తాత రవి యాదవ్ , పెద్దపెల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ , సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, సంపత్ రావు పార్టీ కార్యకర్తలకు అందరికీ ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ చందనోత్సవం

**- ధైర్యం,భక్తి,బలానికి,విధేయతకు ప్రతీక ఆంజనేయుడు**

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలోని హనుమాన్ మాలదారులు మంగళవారం ఉదయం భక్త హను మాన్ ఆలయంలో స్వామివారి మూలవిరాట్ కు చందనం పూసి ప్రత్యేక పూజలు చేసి అనంతరం శోభయాత్రగా గ్రామ పుర వీధుల గుండా రామనామ స్మరణతో పలు ఆలయాలను దర్శించుకుని జలాభిషేకం చేసి పలు ఆలయాల్లో ఉన్న హనుమాన్ విగ్రహాలకు చందనం పూసి ప్రత్యేక పూజలు చేశారు. జై శ్రీరాం, జై హనుమాన్ నినాదాలతో ఆలయాలు మార్మోగాయి. హనుమాన్ శోభయాత్ర అత్యంత వైభవంగా జరిగింది కాషాయ పతాకాలను చేతపట్టుకుని ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం అర్చకులు నిరంజన్ మాట్లాడుతూ ధైర్యం,భక్తి,బలానికి,విధేయతకు, నమ్మకానికి, నిస్వార్ధతకు,చురుకుదనానికి, తెలివి వంటి గొప్పగుణాలకు ఆంజనేయుడు ప్రతీక అని అన్నారు. పశు వైద్యశాల వెనుక గల గ్రామ పురాతన ఆంజనేయ స్వామి విగ్రహానికి చందనం పూసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాలదారులు మాట్లాడుతూ అత్యంత పురాతన చరిత్ర గల ఆంజనేయస్వామి విగ్రహానికి ఆదరణ కరువైందని అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు మల్లెత్తుల కుమార్, సిలువేరు,మహేష్, శివ, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, రాజు దారవేన రవి,మారం రాజు,పొరండ్ల తిరుపతి,నిట్టు లక్ష్మణ్, బోగొండ సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల లో శ్రీరామనవమి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మథర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థిని,విద్యార్థులు మామిడి ఆకుల తోరణాలతో మరియు అరటి ఆకులతో అలంకరించుకొని జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, విభాగ అధిపతి బుర్ల శ్రీనివాస్,రమేష్, వంశీ , మరియు పద్మ గార్లు సీతారామ ,లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలను కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ నుండి తోడుకొని తీసుకొచ్చారు. తదుపరి కళాశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వేడుకలు జరిపించారు. తరువాత పులిహోర దద్దోజనం పాయసం సిర వంటి రకరకాలతో కూడిన ప్రసాదము సీతారాముల కు నైవేద్యం అర్పించారు. తదుపరి ప్రసాదం అన్ని విభాగాల అధ్యాపకులకు మరియు విద్యార్థిని, విధ్యార్థులకు అందించారు. కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరం లో వచ్చిన శ్రీరామనవమి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. శ్రీనివాస్, విభాగధిపతి బుర్ల శ్రీనివాస్, ఏఓ పవన్ , మరియు సివిస్సి డిపార్ట్మెంట్ రమేష్, వంశీరాజ్,పద్మ , శ్రీధర్,సవిత, రేణుక, కిశోర్, షబానా బేగం,హిమబిందు, స్వాతి, రాకేశ్, బూమ్లింగం,శశికాంత్,నవ్య, ఫాతిమా, తిరుమల, భువన, చంద్రమౌళి మరియు వివిధ విభాగ అధిపతులు సదానందం, సంతోష్, ఏజాజ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ నిర్మాణం కోసం రూ లక్ష విరాళం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలో గల శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయం లో బోర్ వెల్ నిర్మాణం కోసం గ్రామస్తులు డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంతి దంపతులు ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. అట్టి రూపాయలతో ఆలయం లో బోర్ మోటార్ వాటర్ ట్యాంక్ నల్లాలు భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో మంచినీటి వసతి కోసం లక్ష రూపాయలు విరాళం అందించిన దంపతులకు ఆలయ అభివృద్ధి కమిటీ, అర్చకులు ,గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

## బోర్ చేతి పంపులు మరమ్మతులు....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దబొంకూర్ గ్రామంలో బోర్ చేతి పంపులు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. వేసవి దృష్ట్యా. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మతులు చేసినట్లు ఎంపీవో సుదర్శన్ తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి స్వప్న ఉన్నారు.

## వేములవాడ సేవకు తరలిన భక్తులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సేవ కోసం పెద్దకల్వల పెద్దపెల్లి చెందిన భక్తులు తరలి వెళ్లారు. శ్రీ నృ సింహ సేవ సమితి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా లడ్డు ప్రసాదం తయారీకి తరలి వెళ్లారు. వారిలో శంకరయ్య , లక్ష్మయ్య, కమల, లత, శివకృష్ణ, మల్లయ్య, శ్రీనివాస్, మంగ, బి . శ్రీనివాస్, బొబ్బిలి రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక వినోదన్ననే

**సూర్య సిరిసిల్ల టౌన్**



పార్లమెంట్లో తెలంగాణ గొంతు వినబడాలంటే బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలనీ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ పిలుపునిచ్చారు.ఈ రోజు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో వెన్నంటి వుండి కీలక పాత్ర పోషించిన పాత్ర వినోద్ కుమార్ దని,తెలంగాణ సాధించుకున్నక 2014 లో పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి కరీంనగర్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు.కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రదాత,కొత్తపల్లి నుంచి మనోహరబాద్ వరకు రైల్వే లైన్,కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు,వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని అన్నారు.ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గనికి ఏమి చేశారని, ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పార్లమెంటులో తెలంగాణ తరుపున ప్రశ్నించే గొంతుక వినోదన్న అని అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలమని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల పాలనలోనే రాష్ట్రం ఏ పరిస్థితికి వచ్చిందో కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ నీ నమ్మే పరిస్థితిలో రైతులు, ప్రజలు లేరని,అభివృద్ధిలో ముందుండాలంటే ప్రశ్నించే గొంతుక వినోదన్న పార్లమెంటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్,కొడం వెంకటేష్,ఒగ్గు అరవింద్,బైరగోని హర్షిత్,రామ్ చరణ్,సుజిత్, వంశి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజమల్లు

**సూర్య, సెంటినరీ కాలనీ 05 :**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లికి చెందిన గొల్లపల్లి రాజమల్లును తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఈ సంఘ కార్యకలాపాలు నిర్వహించే ఆలోచనతోనే రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సేవా సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అనుచరుడైన రాజమల్లు సంఘ సమస్యల పరిష్కారంతోపాటు, పటిష్టత కోసం చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాయి బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ, సహకారాలతో నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని మున్సిపల్ పరిధిలో శ్రీరామనవమి వేడుకలు

**- ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా దేవి**

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలోని గోదావరి నది సమీపంలోని గౌత మేశ్వరా లయం, హనుమాన్ నగర్ లోని హనుమాన్ దేవాలయం, లక్ష్మీనారాయణ స్వామి దేవాల యం, శ్రీరామ్ నగర్ లోని దేవాలయాలను పరిశీలించి శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్ సిబ్బందితో ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిందిగా ఆదేశాలు ఇచ్చామని పారిశుద్ధ్యం , త్రాగు నీరు మరియు ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా టెంట్లను ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఆమె తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి వేడుకలను విజయవంతం చేసి,ఆనందం గా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వి కే రవి, చొప్పకట్ల హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపారావు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పై అవాస్తవాలు ప్రచారం చేసిన వారిపై వేటు తప్పదు.

**- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యూత్ కాంగ్రెస్ శ్రేణులు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని గాని, పార్టీ అంతర్గత విషయాలపట్ల గాని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సోషల్ మీడియా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా అనుచితంగా పార్టీ పై అవాస్తవాలు ప్రచారం చేసిన వారు పార్టీ క్రమశిక్షణ చర్య లకు అర్హులుగా పరిగణింపబడతారని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ అన్నారు. యువజన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ఐకమత్యంగా పనిచేయాలని, రాష్ట్ర కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ మండల స్థాయిలో గ్రామస్థాయిలో స్థానిక నాయకత్వంతో సమన్వయం చేసుకొని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ఎండగడుతూ, స్వాతంత్ర సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ చూపిన చిత్తశుద్ధిని, ఈ దేశ అభివృద్ధి కోసం దేశ ప్రజల సమైక్యత కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలని ఇట్టి కార్యక్రమాలలో ప్రణాళికలను రూపొందించి ప్రచారం నిర్వహించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ పక్షాన కార్యవర్గ సభ్యులకు, నాయకులకు, బూత్ స్థాయి కార్యకర్తలకు మనవి చేశారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ముస్త్యాల శ్రీనివాస్ కి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం

**- శ్రీరామనవమికి అంగరంగ వైభవంగా ఏర్పాట్లు**

**సూర్య మంథని**



చైత్ర శుద్ధ నవమి బుధవారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది. ఉదయం 9 గంటల 25 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుము హూర్తన మంథని పట్టణంలోని గోదావరి నది తీరాన గల శ్రీ సీతారామచంద్ర ఆలయంలో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంనకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ నిర్వాహకుడు గట్టు రాము తెలిపారు. అలాగే మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర ఆలయం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల్లో ఈ కళ్యాణ మహోత్సవం జరగనుంది. అదేవిధంగా మంథని మండలంలోని కన్నాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ఉప్పట్ల, విలోచవరం, శ్రీరామ నగర్, సూరయ్య పల్లె తదితర అన్ని దేవాలయాల్లో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కళ్యాణం అనంతరం అన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీల నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## ప్రతి ఒక్కరం ఓటేద్దాం....

**- పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ నిర్వహించిన పలు స్వీప్ కార్యక్రమాలలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య పాల్గొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహిం చిన ఓటర్ అవగాహన ర్యాలీ, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా పోలింగ్లో పాల్గొనాలని, ప్రజలను చైతన్య పరిచేందుకు ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన ఓటు హక్కుతో మన పాలకులకు ఎన్నుకోవడం జరుగుతుందని, మే13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలోలి స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళకారులు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సి.డి.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బేటీ బచావో బేటి పఢావో కార్యక్రమంపై అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళా సంఘాల సభ్యులు, వివోలు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. మంగళవారం కల్వచర్ల గ్రామంలోని మహిళా సంఘాల వి.వొ సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొని బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను,మహిళ హక్కులను వివరిస్తూ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వొ.-ఎ.కనకలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలి



**- డి ఆర్ డి ఓ రవీందర్**

**సూర్య -పెద్దపెల్లి రూరల్**

జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి హామీలో పని కల్పించాలని డిఆర్డిఓ రవీందర్ రాథోడ్ అన్నారు. మండలంలోని రాఘవపూర్ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను, నర్సరీ లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని అన్నారు. వేసవికాలం దృష్ట్యా పంచాయతీ నుండి మంచినీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. ఆయన వెంట ఏ పి డి సత్యనారాయణ, ఏపీ ఓ రమేష్ బాబు, టి ఏ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్ పూర్ మండలాల్లోని పలు హనుమాన్ దేవాలయాల్లో బుధవారం శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. దీని గాను అగరంగ వైభవంగా పూర్తి ఏర్పాట్లను చేశారు. చైత్ర శుద్ధి నవమి బుధవారం రోజున కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగా వైభవంగా జరగనుంది ఉదయం 9:00 25 నిమిషాలకు పుష్యమి నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశ సుముహూర్తాన సెంటినరీ కాలనీ, రత్నాపూర్, కలవచర్ల, బేగంపేట, లద్నాపూర్, గుండారం గ్రామాల్లోని శ్రీ కోదండ రామాలయం, హనుమాన్ దేవాలయంలో ఈ వేడుకలు నిర్వహించబడును. దానికి నిర్వాహకులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు.

# లౌకిక వ్యవస్థను కూలదోసిన మోడీ సర్కార్

**- ఇండియా కూటమిని గెలిపించండన్న చాడ వెంకటరెడ్డి**

**- రైతులకు మొండి చేయి- కార్పొరేట్లకు 12 వందల కోట్ల మాఫీ. - దేశంలో ప్రత్యామ్నయం వామపక్షాలే..**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

దేశంలో లౌకిక వ్యవస్థను కూలదోసి, పౌర హక్కులపై కేంద్రంలోని మోడీ సర్కార్ ముప్పేట దాడి చేస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ కార్మిక భవన్ లో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 30 వర్ధంతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భ ంగా కామ్రేడ్ చంద్ర చిత్రపటానికి చాడ వెంకటా ఒడ్డి తోపాటు పలువురు సిపిఐ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు తన జీవితాన్ని కమ్యూనిస్టు పార్టీకి అంకితం చేశారని అన్నారు. దోపిడి రహిత, కుల, మత,వర్ణ రహిత సమాజం కోసం తన జీవిత



కాలమంతా చేసిన పోరాటాలు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అవలంబిస్తున్న విధానాలపై మండి పడ్డ చాడ, లౌకిక వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసి, పౌరుహక్కులను కాలరాస్తున్న బిజెపి సర్కార్ విధానాలను ఎండగట్టారు. అబద్దాలతో కాలం వెళ్ళదిస్తూ, కార్పొరేట్లకు దేశవ్యాప్తంగా 12 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని, రైతులకు మాత్రం మొండి చెయ్యి చూపారని ఆరోపించారు. దేశంలో జరుగుతున్న పరిణామాలు స్పష్టంగా ప్రజలకు అర్థం కావాలంటే మోడీ గద్దె దిగిన తర్వాత స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారత కమ్యూనిస్టు పార్టీ ఇండియా కూటమితో కలిసి పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద్రి వెంకటస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, కడారి రాములు,పంతం రవి, నల్ల చంద్ర మౌళి, నాగరాజు, మంద సుదర్శన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొయ్యకల్లను కాల్చకుడదు

**- రోటవేటర్ తో దున్నడం చాలా మంచిది..**

**- మండల వ్యవసాయ అధికారి ప్రణీత..**

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం లో వరి పంటను 13,200 ఎకరాలలో సాగు చేశారు. మంగళవారం ఏవో ప్రణీత మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతలు జోరందుకున్నాయి. మళ్ళీ వానాకాలం పంట కొరకు వేసవి లో లోతు దుక్కులు చేసుకోవడం వలన గత కొన్ని సీజన్లో లో వరి పంటను తీవ్రంగా నష్ట పరుస్తున్న మోగిపురుగు లార్వలు , కోషస్త దశలు, అగ్గితెగులును వ్యాప్తి చేసే శిలీంధ్రాలు సూర్యరశ్మి సోకి నాశనమవుతాయి. వరి కొయ్య కాళ్ళను రోటో వేటర్ తో భూమిలో కలియధున్ని, 150 కేజీ ల సి%శీ%గిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎకరానికి వేస్తే త్వరగా మురుగుతుంది. ఒక టన్ను వరి కొయ్యకాల్లు మురగడం వల్ల 386 కేజీ ల సెంద్రియ కర్భనం నేలకు లభిస్తుంది. అంతేకానీ వరి కొయ్యకాల్లు కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం తో పాటు నెలలో ఉండే సూక్ష్మ జీవులు, సేంద్రియ కర్భనం పూర్తిగా నశిస్తుంది. వరి కొయ్యకల్లని కాల్చడం వల్ల వడగాలికి తీవ్రంగా వ్యాప్తి చెంది, మోటార్లు, పైపులు, వైర్లు, పశువుల కొట్టంలు, ఒక్కోసారి అదుపు చేసే ప్రయత్నం లో రైతులు కూడా ప్రమాదంలో పడుతున్నారు. కావున రైతులు వరి కొయ్యకల్లను కల్చకుండ, రోటవేటర్ తో దున్నడం చేయాలని, వేసవి లోతు దుక్కులు చేసుకోవాలని ప్రకటన ద్వారా మండల వ్యవసాయ అధికారి ప్రణీత రైతులకు విజ్ఞప్తి చేశారు.

## సీతా రామచంద్రులకు ప్రత్యేక పూజలు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం నీలోజి పల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమీ నీ పురస్కరించుకొని ఘనంగా అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీతా రామచంద్రుల ను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కూస రవీందర్ మాట్లాడుతూ గత 15 ఏళ్ల నుండి నీళ్ళుజపల్లిలో సీతారామచంద్రస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని గత ఊరిలో సైతం అత్యంత వైభవంగా సీతారామచంద్ర కళ్యాణం జరిపించామని అన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీకి వచ్చిన తర్వాత గ్రామ ప్రజల సహకారంతో కళ్యాణం ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జరగబోయే కళ్యాణానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూస పద్మ తో పాటు మహిళలు, స్వాములు గ్రామస్తులు ఉన్నారు.

## బిజెపి ఇంటింట ప్రచారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశం సుభిక్షంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్లలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడేపు రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని గాంధీనగర్ లో ఇంటింటా తిరుగుతూ బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మరోవైపు ఇంటింటికి బిజెపి స్టిక్కర్లను అతికిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది అంటే ప్రధాని మోడిగా సుపరిపాలన అందించడమే కారణమన్నారు. మరోసారి మోడీని ప్రధానమంత్రిని చేసుకొని భారతదేశాన్ని ఇతర దేశాలలో అగ్రగామిగా నిలుపుకుందామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,అర్బన్ మాజీ డైరెక్టర్ ఆడెపు రేవంత్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల బరిలో నేరెళ్ల బాధితుడు

**సూర్య తంగళ్లపల్లి**



కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలుస్తానన్న నేరెళ్ల బాధితుడు కోల హరీష్. కరీంనగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపిన నేరెళ్ల బాధితుడు,ముఖ్యమంత్రి ఎన్నికల పర్యటనలో భాగంగా సిరిసిల్లలో తమను ఆదుకుంటామని తెలిపి ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. ఎనిమిది సంవత్సరాలుగా సర్వస్వం కోల్పోయి పోరాటం చేస్తున్నా న్యాయం జరగలేదు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అప్పటి జిల్లా ఎస్పీ,ఎస్సై,30 మంది పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన,బాధితుల పక్షాన పార్లమెంట్ ద్వారా తమ గొంతుకను వినిపిస్తామని వెల్లడించిన హరీష్.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

వరి ధాన్యం కొనుగోళ్లు వేగ వంతం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సి పల్ పరిధిలోని బోనాల, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం, మండలంలోని పదిర, హరిదాస్ నగర్, వెంకటాపూర్, వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు భూక్యారెడ్డి తండా, బాబాయ్ చెరువు తండాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించిన వసతులు, రిజిస్టర్లు, తూకాలు, నూతనంగా ప్రవేశ పెట్టిన ఐరిస్ విధానం, ట్యాబ్ ఎంట్రీలు పరిశీలించి, అధికారులు, నిర్వాహకులతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2203, గ్రేడ్ బీ రకానికి రూ. 2183 నిర్ణయించిదని వెల్లడించారు. దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట కొనుగోలు కేంద్రాల పరిశీలనలో పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్లైన్ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో మంగళవారం అంబేద్కర్ భవనం వద్ద నుండి నూతనంగా మిషన్ భగీరథ పైపు లైన్ పనులు చేపట్టగా ఎంపీడీవో జయశీల పనులను పరిశీలించారు. త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని మంచినీటి కొరత ఎక్కడ ఏర్పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లేష్, మహమ్మద్ హుస్సేన్, కారోబార్ బాబు, మండల నరేష్ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**- జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ఇబ్బంది లేకుండా చూడాలనీ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి పౌర సరఫరాల అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాల యంలో చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. విద్య, వైద్యం, ప్రణాళిక, ఆర్థిక, గ్రామీణాభివృద్ధి,నిర్మాణ పనుల స్టాండింగ్ కమిటీలకు జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షత వహించగా, వ్యవసాయంపై వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సాంఘిక సంక్షేమంపై బోయినపల్లి జడ్పీటీసీ కత్తెరపాక ఉమ కొండయ్య స్టాండింగ్ కమిటీలకు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,త్వరగా కొనుగోలు చేసి,కొనుగోలు చేసిన వెంటనే త్వరగా రైతులకు డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చూడాలన్నారు. ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుగులోత్ కళావతి సురేష్ నాయక్, చీటీ లక్ష్మణ్ రావు, నాగం కుమార్, గుండం నర్సయ్య,కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,జడ్పీ సీఈఓ ఉమారాణి, అధికారులు పాల్గొన్నారు.



# సంతకానికో రేటు.... ఆయన రూటే సపరేటు....!!!

## - కార్మికులను వేధించిన ఆర్టీసీ డిఎం శ్రీకాంత్



**సూర్య, హుజురాబాద్**

డిపోలో ఏ కార్మికుడికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించాల్సిన స్థానంలో ఉన్న ఆ వ్యక్తి. దానికి విరుద్ధంగా పరిష్కారానికి ఓ రేటు... చెబుతూ... కార్మికులను నిలువునా వేధించేవాడని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్ ఏసీబీకి పట్టుకోవడంతో ఆయన బాధితులంతా సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్టీసీ డిపోలో కార్మికులను డిపో మేనేజర్ శ్రీకాంత్ ప్రతి విషయంలో వేధిస్తుండడమే ఏసీబీకి పట్టుకోవడం ప్రధాన కారణమని తెలుస్తుంది. హుజురాబాద్ డిపో మేనేజర్ గా పి. శ్రీకాంత్ గత మూడు నెలల క్రితం పదవీ బాధ్యతలు స్వీకరించాడు. డిఎంగా బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజుల్లోనే కార్మికులను డ్యూటీ విషయంలో, లీవ్ ల విషయంలో, ఇతర బిల్లుల విషయంలో ఇబ్బందులకు గురి చేసేవాడని పలువురు కార్మికులు తెలిపారు. చిన్న పని నుండి పెద్ద పని వరకు లంచం 2 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు వసూలు చేసినట్లు పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. ఓ నలుగురు వ్యక్తులు డిఎం శ్రీకాంత్ కు మధ్యవర్తులుగా ఉండేవారని తెలుస్తుంది. డ్రైవర్లలో ఎక్కువ శాతం 60 సంవత్సరాల వారే ఉండడం వారికి వల్ల వివిధ అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వారు ముందస్తుగా సమాచారం ఇచ్చినప్పటికీ తిరిగి విధులకు వచ్చినప్పుడు వారిని విధుల్లోకి తీసుకోకుండా సతాయించేవాడని, ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫిట్ నెస్ సర్టిఫికెట్ తీసుకొని వచ్చినప్పటికీ పరిగణలోకి తీసుకోనని వేధించేవాడని తెలిపారు. వివిధ ఆరోగ్య సమస్యల గురించి కరీంనగర్ ఆర్టీసీ ఆసుపత్రికి గాని, హైదరాబాద్ తార్నాక ఆసుపత్రికి గాని రెఫర్ చేయాలని కార్మికులు అడిగితే ససేమిరా అనేవాడని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కండక్టర్లకు ఓటీ లు వేస్తూ ఇబ్బందులు పెట్టేవాడని, ఇటీవల ఒక మహిళ కార్మికురాలు జ్వరంతో బాధపడుతున్నప్పటికీ రెండు రోజుల పాటు డిపోకు రప్పించి తిరిగి ఇంటికి పంపించాడని కార్మికులు తెలిపారు. మరో కార్మికుడు తీవ్ర అస్వస్థత గురైన లీవ్ ఇవ్వకపోవడంతో అతని కుమారుడు ఇలా ఎందుకు అని డిఎం ను ప్రశ్నిస్తే అతడిని డిపో గేట్ బయటకు పంపించి వేశాడని పలువురు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కండక్టర్ డ్రైవర్ మెకానిక్ లకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇస్తే అది చెల్లదని తిప్పి పంపేవాడని ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన చెల్లదంటే మేమేం చేయాలో తెలియక డిఎం ను బతిలాడేవారిని అయినప్పటికీ కనికరించకపోయేవాడని వారు తెలిపారు. కండక్టర్లకు టార్గెట్ తీసుకురమ్మనడం తప్పు కాదు గాని తక్కువ డబ్బులు వస్తే వేధించేవాడని, పలువురు కండక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ లోనే తక్కువ జీతాలు ఉండడం, అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తుండడంతో చాలా మంది కార్మికులు ఉద్యోగం కాపాడుకోవడానికి తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు తెచ్చి అయిన అతనికి లంచాలు ఇచ్చేవారమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా డిఎం శ్రీకాంత్ ఏసీబీకి పట్టుబడడంతో కార్మికులు తమకు వేధింపుల నుండి విముక్తులవించిందని అభిప్రాయ పడుతున్నారు.

# రాములోరి కళ్యాణానికి ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం...

**- ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం**

**- వేడుకల్లో పాల్గొననున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం లో శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో, వేద పండితుల కళ్యాణమంత్రోత్సవాల నడుమ బుధవారం రోజున శ్రీ రాములోరి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. 500 సంవత్సరాల హిందువుల కళ నెరవేరి నేడు అయోధ్యలో కొలువుదీరిన ఆ అయోధ్య రాముడి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా శ్రీ మహాశక్తి ఆలయంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. దేవాలయంలో ప్రత్యేక కళ్యాణ వేదిక ఏర్పాటు చేసి, వాటికి పూలతో అలంకరించారు. వేసవి అయినందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కూలర్లు ఏర్పాటు చేసి, మజ్జిగ కూడా అందించనున్నారు. కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని, ప్రముఖ కళాకారులు కెబి శర్మ ఆధ్వర్యంలో సంగీత విభావరి ఉన్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కళ్యాణ వేడుకల్లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు.

# నగర ప్రజలకు ఇబ్బందులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

**- నగర పాలక సంస్థ కమీషనర్ బోనగిరి శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగర ప్రజలకు ఇబ్బందులు పారదర్శ కంగా విధులు నిర్వహించా లని నగరపాలక సంస్థ కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో మంగళవారం రోజు పలు సెక్షన్ల ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది తో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో నగర మంచి నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఆస్తిపన్నుల వసూలు, పెండింగ్ ట్రేడ్ లైసెన్స్ లు, పెండింగ్ కోర్టు కేసులు, ఆస్తిపన్ను 5%రిబెట్, తదితర అంశాలపై అధికారులు సిబ్బంది తో కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ సుదీర్ఘంగా చర్చించారు. పలు సలహాలు, సూచనలు చేస్తూ... అధికారులు సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ... నగర ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు సిబ్బంది సేవలు అందిచాలన్నారు. నగర త్రాగు నీటి సరఫరా లో ఎక్కడై ఇబ్బందులు రాకుండా ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు, సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. ఎక్కడ లీకేజీలు ఏర్పడిన వెంటనే అరికట్టాలని... నీటి సరఫరా సమయంలో సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. సమయం ప్రకారం ప్రజలకు త్రాగు నీరు సరఫరా చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. వేసవి కాలంలో ప్రజలకు నీటి అవసరాలు అధికంగా ఉంటాయి కాబట్టి రిజర్వాయర్లను ఫిల్లింగ్ చేస్కోని ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన 5% రిబెట్ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేస్కునేలా చూడాలని... బిల్ కలెక్టర్లు మీ యొక్క టార్గెట్ ప్రకారం ఆస్తిపన్నులు వసూలు చేయాలన్నారు. నగరంలో వ్యాపారం చేసే షాపుల నుండి ట్రేడ్ లైసెన్స్ కట్టించేలా చర్యలు తీస్కోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ లను పూర్తి చేసి ట్రేడ్ లైసెన్స్ జారీ చేయాలని కోరారు. టౌన్ ప్లానింగ్ విభాగం కు చెందిన ఏమైనా పెండింగ్ కోర్టు కేసులు ఉంటే అటెండ్ చేయాలని... భవన నిర్మాణ అనుమతులను పెండింగ్ లేకుండ అటెండ్ చేసి... వేగవంతంగా అనుమతులు ఇవ్వాలన్నారు. అక్రమ కట్టడాల పై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ చేయాలని సానిటేషన్ అధికారులు సిబ్బంది ని ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు డివిజన్ లలో రోడ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలన్నారు. నగరంలో ప్లాస్టిక్ వాడకం పై ప్రత్యేక నిఘా పెట్టాలని... ప్లాస్టిక్ వాడే షాపులపై తనిఖీలు చేయాలన్నారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ కార్యకలాపాలను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ స్వరూప రాణీ, ఈఈలు యాదగిరి, మహేందర్, డీసీపీ సుభాష్ మరియు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**- నామినేషన్ల నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్, డి.సి.పి లతో కలిసి పరిశీలించిన కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళ వారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ డి.సి.పి. - ఎం. చేతన లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టోరేట్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు కల్పించాల్సిన భద్రతను పరిశీలించారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో లోక్ సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, డి.సి.పి. - ఎం. చేతన లతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉన్నామని, నామినేషన్ వేసే అభ్యర్థులను పూర్తి సౌకర్యాలతో రిసీవ్ చేసుకునేందుకు, నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా తీసుకునే విధంగా సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. నామినేషన్ల స్వీకరణ తర్వాత నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ, ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని వస్తే వారి నామినేషన్ దాఖలు ప్రక్రియ త్వరగా ముగుస్తుందని, సజావుగా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ జరిగే సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద పోలీస్ అధికారులు మొదటి దశలో, ఆర్మ్ ఫోర్స్ తో రెండవ దశలో, రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద పారా మిలటరీ ఫోర్స్ తో మూడవ దశ భద్రత ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే సమయంలో ర్యాలీ నిర్వహించే అభ్యర్థులు ముందస్తుగా సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంతో ర్యాలీలకు అనుమతి ఇచ్చి, అవసరమైన భద్రత కల్పిస్తామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ వేర్వేరు పాయింట్లు ఏర్పాటు చేశామని, ఎగ్జిట్ పాయింట్ వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించామని, నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు సైతం తమ వంతు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

# మంచినీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టండి

**-జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగరంలో వేసవి కాలం దృష్ట్యా మంచినీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సిద్దంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం నగరంలో పర్యటించి స్థానిక శారద నగర్ లోని నగర పాలక సంస్థ ఉపరితల జలాశయం, సింగరేణి సంస్థ ఫిల్టర్ బెడ్ ను సందర్శించారు. అనంతరం నగర పాలక సంస్థ , సింగరేణి సంస్థ అధికారులతో నగరంలో నీటి సరఫరా పరిస్థితులపై సమీక్షించారు. ప్రస్తుతానికి నగరంలో నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు లేవని నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ వివరించారు. వేసవి తీవ్రత ఎక్కువవుతున్న కారణంగా రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడిన పక్షంలో ట్యాంకర్లతో సరఫరా చేయడానికి సిద్దంగా ఉండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ ట్యాంకర్లకు కూడా సింగరేణి ఫిల్టర్ బెడ్ వద్ద నుండి నీళ్ళు ఇచ్చేందుకు సింగరేణి సంస్థ అధికారులు సంసిద్దత వ్యక్తం చేశారు. నీరు వృధాగా పోకుండా పైప్ లైన్ లీకేజీలన్నింటినీ అరికట్టాలని , అన్ని బోర్ బావులను మరమ్మత్తు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. అదనప కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్, సింగరేణి అధికారి యుగంధర్ రెడ్డి ఉన్నారు.



# జనం గుండెల్లో బిజెపి మోదీ.. బండి సంజయ్..

**- ఆరు గ్యారెంటీలతో ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ - బి ఆర్ ఎస్ కు ఓటు వేయడం దండగ**

**- విజయ సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**08 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో , మనసులో బిజెపి మోదీ, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మాత్రమే ఉన్నారని , టికెట్ వస్తేనే ప్రజలకు ముఖం చూపెడతామని , జనం మధ్యలోకి రానోళ్లకు , కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పను న్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. అలుగునూర్ పరిధిలోని 133,134 పోలింగ్ బూత్ లలో విజయ సంకల్ప అబియాన్ ప్రోగ్రాంను రెండు రోజులుగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూదేశంలో ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్, ఫిర్ ఏక్ బార్ కరీంనగర్ ఎంపీ బండి సంజయే ఉండాలనే కృత నిశ్చయంతో పార్లమెంట్ ప్రజలు ఉన్నారని తెలిపారు. బిజెపి మోదీ ప్రభుత్వం పనితీరుపై ప్రజానీకం విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడోసారి కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కరీంనగర్ పార్లమెంటు



సభ్యులు బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. దేశ భవిష్యత్తు , అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ఆలోచన చేస్తుందని ఆ దిశగానే మ్యానిఫెస్టో ను ప్రకటించిందన్నారు. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రగల్బాలు పలికి నేడు చేతులెత్తేసిందన్నారు . మహిళలకు ప్రతినెల రూ. 2500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ 15000 రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ. 12000, వృద్ధులు ,వితంతువులు, బీడీ కార్మికులకు రూపాయలు నాలుగు వేలు, ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షల ఆర్థిక సాయం లాంటివి , గ్యారంటీ హామీల్లో భాగంగా ఉన్నాయని , వీటన్నింటినీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంద న్నారు. 6గ్యారెంటీ ల పేరుతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసిందని, అదే ఆరోగ్యారెంటీ హామీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడి



ప్రజలను కూడా మోసం చేసిందన్నారు. తెలంగాణ ,కర్ణాటక పేరు చెప్పి పాంచ్ న్యాయ్ పేరుతో దేశ ప్రజలందరినీ మోసం చేయడానికి కాంగ్రెస్ సిద్ధమైందని ఆయన విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వి పనికిమాలిన చౌకబారు రాజకీయ దీక్షలన్నారు. అధికారంలో ఉండి మంత్రిగా ఉన్న పొన్నం అభివృద్ధి కంటే ఎక్కువ అనవసరమైన రాజకీయాలపైనే దృష్టి పెట్టి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నాం న్నారన్నారు. బండి సంజయ్ కుమార్ , బిజెపి లక్ష్యంగా అనవసర వ్యాఖ్యలు చేస్తున్న మంత్రి పొన్నం బి ఆర్ఎస్ నేతల అవినీతి అక్రమ ల పై, కరీంనగర్లో కార్పొరేటర్ల అరెస్టుపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ అవుట్ డేటెడ్ , ఎక్స్పైరీ పార్టీ అని, ఆ పార్టీకి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేస్తే దండగ అనే భావన ప్రజల్లో ఉందన్నారు.

# కనికరం లేని కొడుకులకు, కోడళ్ళకు కౌన్సెలింగ్

**సూర్య జగిత్యాల**

కన్న తల్లి, దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సెలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. మంగళవారం అసోసియేషన్ కార్యాలయంకు ఆ కొడుకులు,కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదర ణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవోకు 6మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందన్నారు. మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సెలింగ్ చేశారు. జిల్లా



కేంద్రానికి చెందిన చెల్కల అనసూయను ఆమె ముగ్గురు కుమారులు పోషించడం లేదని పెద్ద కోడలు,చిన్న కోడలు వేధింపులకి గురి చేస్తున్నారని వివరించారు. మండల కేంద్రానికి చెంది 20 ఏళ్లుగా జగిత్యాలలో అద్దెకు ఉంటు కూరగాయలు అమ్ముకుంటూ జీవిస్తున్న గంటల హన్మాండ్లు, రాజమ్మఅనే వృద్ధులను జగిత్యాల లోనే చిరు వ్యాపారాలు చేసుకు ంటున్న ఇద్దరు కుమారులు తమను పోషించడం లేదని,కోడళ్లు వేధింపులకు గురిచేస్తున్నారని, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వి.ప్రకాశ్ రావు, పట్టణ ఆద్యక్షుడు పి.సతీశ్ రాజ్ ,ఎం.డి.యాకూబ్ తదితర సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆ కనికరం లేని కొడుకులు, కోడళ్లకు మంగళవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఉన్న కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ ఇవ్వడంతో ఆ కొడుకులు, కోడళ్లు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం స్టాంప్ పేపర్లపై రాసిచ్చారు. ఈ కౌన్సెలింగ్ ల్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్,కొయ్యడ సత్యనారాయణ, బోబ్బాటి కరుణ, కొడుకులు, కోడళు ,,తల్లి,తండ్రులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే రోడ్లు నాశనం

**-రోడ్డుపై నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే రోడ్లు నాశనం అయ్యాయని రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారం కోల్పోగానే జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ఇష్టారీతిన మాట్లాడుతూ ఉన్న విలువను తనకు తానే మంట కలుపుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జెడ్పీచైర్మన్ గా పుట్ట మధు ఉన్న సమయంలోనే అధిక లోడ్ తో నడిచిన ఇసుక లారీలతో ధ్వంసమైన రహదారులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో జరిగినట్లు చూపించి మాట్లాడటం చూస్తుంటే నవ్వు వస్తుందన్నారు.



కాంగ్రెస్ ప్రజా పాలనను ఓర్వలేక పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డిపాజిట్ ఓట్ల కొరకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై అక్కసు వెళ్ళగకుతున్నారని దుయ్యబట్టారు. రహదారి ఎప్పుడు ధ్వంసం అయిందో మీ పార్టీ నాయకులనైన అడిగి తెలుసుకోవాలని పుట్ట మధు ను సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరేళ్ళీ కొమురయ్య గౌడ్, బీవీ స్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయ కులు కొరకొప్పుల తులసీరాం, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, లద్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, తాటి సతీష్, సిద్ధం రామనారాయణ, సిద్ధం మురళి కృష్ణ, ఎడ్ల రమేష్, మేడగోని రామచంద్రరావు, గండి పైడయ్య, కలవచర్ల ఇన్చార్జి యూత్ నాయకులు రేన్ల కృష్ణమూర్తి, తాటి సతీష్, తాండ్ర ప్రవీణ్, ఆర్జీ-3 ఫిట్ సెక్రటరీ రామిళ్ళ మనోహర్, మార్కొండ సంతోష్, కంద శంకరయ్య, ఆరెల్లి మహేందర్, సిద్ధం రామనారాయణ, గాజుల భూమయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా శ్రీధర్, వీణ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వివిధ గ్రామాలలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఉప్పుమడుగు, ఆలూరు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మండల ంలోని మహితపూర్ గ్రామంలో గల రైస్ మిల్లును తనిఖీ చేశారు. పేరు వెంట తహసిల్దార్ ఏం.ఏ ఖయ్యుం, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేశారు నీళ్లు మరిచారు

**- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం.. - హంగు ఆర్బాటలతో ప్రారంభం.**

**సూర్య మెట్‌పల్లి**



వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పట్టణంలో మున్సిపల్ అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ ఆ చలివేంద్రాలు ఫోటోలు దిగిన తర్వాత బోసిపోయాయి అందులో నీళ్ల లేక ఎండ వేడికి నీళ్ళు త్రాగేందుకు వచ్చే ప్రజలకు నిరాశ ఎదురైంది.... వివరాల్లోకి వెళితే వేసవి కాలంలో ప్రజల దాహర్తి తీర్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి మున్సిపాలిటీలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో మెట్‌పల్లి పట్టణంలో పలుచోట్ల మున్సిపల్ కమిషనర్ చలి వేంద్రాలను ప్రారంభించారు. కానీ అందులో కుండలు, నీటిని ఏర్పాటు చేయడం మర్చిపోయారు. ఈ దృశ్యం మంగళవారం "సూర్య దినపత్రిక" కెమెరాకు చిక్కింది పట్టణంలోని ఓంకారేశ్వర దేవాలయం మార్కెట్ రోడ్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో నీటి కుండలు నీరు లేకపోవడంతో అక్కడికి వచ్చే ప్రజలు నిరాశకు గురయ్యారు. మున్సిపల్ అధికారులు లేనిది ఉన్నట్లుగా చూపించి బిల్లులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపించారు. ప్రజల దాహార్తితించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరించిన అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ హయంలోనే రోడ్లు ధ్వంసం

**- అభివృద్ధికి నిలువుటెత్తు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబం**

**- ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు నీకు లేదు పుట్ట**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**సూర్య ముత్తారం**



టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రోడ్లు ధ్వంసం అయ్యాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ప్రెస్ మీట్ లో అన్నారు. అభివృద్ధికి నిలువుటెత్తు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబమని, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు నీకు లేదు పుట్ట అని అన్నారు. మంగళవారం ముత్తారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో గోదావరి, మానేరు నదులలో అక్రమంగా ఇసుక తరలించడం ప్రారంభించింది మీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా పుట్ట మధు అని ప్రశ్నించారు. అధికలోడు, అధికలోడు అని అరుస్తున్నావే ఈ ప్రభుత్వంలో ఒక్క లారీలోనైనా అధికలోడు పోయిందా.. ఒక్క అధిక లోడు చూపిస్తే మేము దేనికైనా సిద్ధం అని మధును ప్రశ్నించారు. మండల కేంద్రంలో మానేరు నుంచి ఇసుకలోడుతో వెళ్తున్న లారీలను ఆపి డ్రైవర్లతో మాట్లాడారు. డ్రైవర్లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక అధిక లోడుతో లారీలలో పోతలేమని, గత ప్రభుత్వంలోనే పోయామని తెలిపారు. రాజకీయ స్వార్థం కోసం ప్రభుత్వాన్ని విమర్శిస్తే చూస్తూ ఊరుకుండబోమని పుట్ట ను హెచ్చరించారు. అభివృద్ధి అంటే దుద్దుల కుటుంబమని మంత్రి నియోజక వర్గం అభివృద్ధి చెందింది అంటే గతంలో శ్రీపాధరావు, ఇప్పుడు శ్రీధర్ బాబు అని తండ్రికి తగ్గ తనయుడిగా మంథని నియోజకవర్గాన్నే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోతున్న గొప్ప వ్యక్తి తమ నాయకుడు శ్రీధర్ బాబు అని అన్నారు. తమ నాయకుని జోలికి వస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దెల రాజయ్య, రాపల్లి రామన్న, గాదం శ్రీనివాస్, లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్ చారి, బోడ రత్నాకర్ గౌడ్, చెల్కల ఓదెలు యాదవ్, చల్ల సది, తాడవేణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీరామనవమి

## వైభవంగా జరగనున్న సీతారాముల కళ్యాణం



3 సూర్య జూలపల్లి

హిందువులందరూ ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. భక్తి శ్రద్ధలతో శ్రీరామునికి పూజలు చేసి, సీతారాముల కళ్యాణం జరిపిస్తారు. కాగా, శ్రీరామనవమి విశిష్టత ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. హిందూమత విశ్వాసాల ప్రకారం దశరథుడు, కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించాడు. త్రేతా యుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున వసంత ఋతువు కాలంలో పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు పుట్టాడు. అందుకే ఈ పవిత్రమైన రోజున ప్రతి సంవత్సరం మన దేశంలో శ్రీరామ నవమి వేడుకలు జరుపుకుంటారు. ఈరోజు హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆజానుబాహుడైన శ్రీరాముడికి – అందాల సీతమ్మకు ఈ రోజునే పెళ్లి జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణాన్ని ప్రతి రాముడి ఆలయంలోనూ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అంతేకాదు.. ఈ విశిష్టమైన రోజునే 14 సంవత్సరాల అరణ్యవాసం తర్వాత శ్రీరాముడు అయోధ్యకు పట్టాభిషిక్తుడైనట్లు ప్రజల విశ్వాసం. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి మొదలు అంటే ఉగాది నుంచి శ్రీరామనవమి వరకూ శ్రీరామ కల్యాణ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఇక ఏదేవుడికైనా సూర్యోదయం కంటే ముందే పూజ చేస్తారు. కానీ శ్రీరాముల వారి కళ్యాణం మాత్రం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పూజ చేయాలి. పూజకు ముందే శ్రీ సీతారాముల విగ్రహాలతో లక్ష్మణుడు ఆంజనేయస్వామి విగ్రహాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా పూల హారాలతో విగ్రహాలను అలంకరించుకోవాలి. భక్తి శ్రద్ధలతో పూజ జరిపించి, శ్రీ రామ రక్షా స్తోత్రం పఠించాలి.

### రామరాజ్యం ఎలా ఉండేదంటే..

సీతమ్మను అపహరించిన రావణుడిని యుద్ధంలో సంహరించిన పిమ్మట తిరిగి అయోధ్యకు చేరుకొని పట్టాభిషిక్తుడవుతాడు శ్రీరాముడు. అనంతరం 11 వేల సంవత్సరాల పాటు రాజ్యాన్ని పరిపాలించడానికి నమ్ముతారు. సంపూర్ణ శాంతి, శ్రేయస్సు కోసం అయోధ్యను పరిపాలించాడు. తన రాజ్యంలో ఎవ్వరికీ కష్టాలనేవి ఉండేవి కాదట. దొంగతనం, కరవులు ఊసే లేదని చెబుతారు. తన పాలనలో ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో హాయిగా జీవించేవాడట. ఆయన పాలనలో వర్షాలు సరైన సమయంలో పడేవట. నెలలో మూడు సార్లు కురవడం వల్ల పంటలు బాగా పండి రాజ్యం సశ్యామలంగా ఉండేదట.

శ్రీ రామ నవమి నాడు సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఆ రోజే జరిగిందని పురాణాల ద్వారా మనకు తెలుస్తోంది. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా శ్రీరామ కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీరామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని పండితులు చెబుతున్నారు. అంతేకాకుండా రామ నామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు చెబుతుంటారు. రోగాల నుంచి విముక్తి లభిస్తుంది. పురాణాల ప్రకారం రాముడు త్రేతాయుగానికి చెందినవారు. దాదాపు 10 వేల సంవత్సరాల క్రితం ఆయన జననం జరిగిందని కొంతమంది చెబుతారు. ఆ సమయంలో సూర్యుడు అత్యంత ప్రకాశంవతంగా కనిపించడాని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ రాముడు పితృ వాక్యపరిపాలకుడు. తన తండ్రి మాటను జవదాటేవాడే కాదు. తండ్రిచ్చిన మాటకు కట్టుబడి సతీమేతంగా, సోదరుడి లక్ష్మణుడితో కలిసి 14 ఏళ్ల వనవాసం చేశాడు. రామ బాణానికి కూడా ఎంతో విశిష్టత ఉంది. ఇది ఎంతో శక్తివంతమైంది. ఒక్కసారి సంధిస్తే అది రాజ్యంలోని మొత్తం సైన్యాన్ని సమూలంగా సంహరించగలదు.

## మత్తు పదార్థాలతో... జీవితాలు చిత్తు

– ఏసిపి శ్రీనివాస్ జీ

సూర్య, హుజూరాబాద్



నేటి యువత తన భవిష్యత్తు కోసం శ్రమించాలని, విలాసాల కోసం మత్తుకు బానిస కాకూడదని... అది మన జీవితాలను చిత్తు చేస్తుందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్. శ్రీనివాస్ జీ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో డివిజన్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి విక్రయిస్తున్నారని, సేవిస్తున్నారనే అనుమానితులతో సమావేశం నిర్వహించి 24 మందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది ఫ్యాషన్ కోసం, విలాసాల కోసం, గొప్పతనం కోసం గంజాయి పట్ల ఆసక్తి చూపుతున్నారని అది వారి జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. మత్తు పదార్థాలు గంజాయి లాంటి వాటికి బానిసలైతే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని, వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. యువత అలవాట్ల పట్ల, వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎక్కడనైనా గంజాయి విక్రయిస్తున్న లేదా సేవిస్తున్న వారి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలుపాలని అన్నారు. కొంత మంది యువకులు చాటుగా గంజాయి వాడుతూ తాము ఎవరికి దొరకమని అనుకుంటారని కానీ శరీరంలో గంజాయి ఏమోతాదులో ఉందని తెలుసుకోవడానికి కూడా పరికరాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గంజాయి విక్రయించిన లేదా సేవించిన వారిపై డివిజన్ క్రైమ్ పార్టీ నిరంతర నిఘా ఉంటుందని, విక్రయించిన వారిపైనే కాకుండా గంజాయి సేవించిన వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. అనంతరం 24 మందిని ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, ఎస్ఐ సాంబయ్య గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంట్ ఎన్నికల బాధ్యులందరూ తమ పనుల్లో నిమగ్నం కండి

– బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

జరగబోయే పార్లమెంటు ఎన్నికల కోసం పార్టీ ఆధ్వర్యంలో నియమించిన ఎన్నికల బాధ్యులందరూ తమకు కేటాయించిన పనుల్లో నిమగ్నం కావాలని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. సోమవారం సాయంత్రం బిజెపి పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఇట్టిసమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఇందుకోసం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేనేజ్మెంట్ కమిటీ తగిన కృషి చేయాలన్నారు. ఎన్నికల నిర్వాహణ కోసం ఏర్పాటుచేసిన కమిటీ లో ఉన్న ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను విధిగా చేపట్టాలన్నారు. ఇట్టి సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్మెంట్ నిర్వాహణ బాధ్యులు, పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## పరీక్షల మార్కులను ఆన్ లైన్ లో నమోదు చేయాలి

౨ ఎంఈవో

సూర్య, హుజురాబాద్

2023 – 2024 విద్యా సంవత్సరానికి గాను వార్షిక పరీక్షలు ఈనెల 15 నుండి 22 వ తేదీ వరకు ముగుస్తున్నందున ఉపాధ్యాయులు పరీక్షల మార్కులను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని హుజురాబాద్ ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు ఈనెల 19 తో ముగుస్తున్నాయని, ఉన్నత పాఠశాలలకు 22వ తేదీతో పరీక్షలు ముగుస్తాయని అన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు పరీక్ష పూర్తయిన వెంటనే ఏ రోజు కారోజు సంబంధిత ఉపాధ్యాయులతో వాల్యుయేషన్ పూర్తి చేయించాలని అన్నారు. సంబంధిత మార్క్స్ ను క్లాస్ టీచర్ కు అందచేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక పాఠశాలలో 21 మధ్యాహ్నం లోగా ఎస్ఏ – II వాల్యుయేషన్ పూర్తి చేసి మార్క్స్ ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఉన్నత పాఠశాల వారు పరీక్ష మార్కులను 23 లోగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలంలోని ఏ పాఠశాల అయిన మార్కులు అప్డేషన్ పెండింగ్ లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు.

## రైతులు సలహాలు సూచనలు పాటించినప్పుడే అధిక దిగుబడి

– ప్రముఖ శాస్త్రవేత్త ఉమా రెడ్డి

సూర్య, సెంటినరీ కాలనీ 02 :



రైతులు అధికారుల శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించినప్పుడే అధిక దిగుబడి సాధ్యమవుతుందని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఉమా రెడ్డి అన్నారు. మంగళవారం గుండారం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రైతులకు శాస్త్రవేత్త సలహాలు సూచనలు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి మరియు జక్కుల కాంతారావు – వ్యవసాయ సహాయ సంచాలకులు ( జిల్లా టెక్నికల్ ) పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కార్యక్రమం చేపడుతుంది .

అందులో భాగంగా మంగళవారం గుండారం రైతు వేదిక పరిధిలో గల వివిధ గ్రామాలకు చెందిన రైతులు డీలర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు లతో సమావేశం నిర్వహించి అవగాహన మంగళవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే విధానం పై ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఉమా రెడ్డి అసోసియేట్ డైరెక్టర్ రీసెర్చ్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే విధానంపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయం ఎలక్ట్రానిక్ వింగ్ వారు వారు రూపొందించిన వీడియోలు ప్రదర్శించారు.

అనంతరం నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే విధానంపై భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన రైతు హరికృష్ణ తన అనుభవాలను ఇతర రైతులకు వివరించారు. వరి పంట కోతనంతరం వరి కొయ్య లను కాల్చి వేయకుండా భూమిలో కలియ దున్నడం వల్ల కలిగేటువంటి లాభాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ వింగ్ వారు రూపొందించిన వీడియోను ప్రసారం చేశారు. అనంతరం వరి కొయ్యలను భూమిలో కలియ దుండడం వల్ల కలిగే లాభాలను

సింగారం హనుమకొండ జిల్లాకు చెందిన రైతు దేవేందర్ రెడ్డి తన స్వీయ అనుభవాలను రైతులకు వివరించారు. అనంతరం వివిధ జిల్లాలకు చెందిన రైతులకు వ్యవసాయ సంబంధిత సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి మరియు జక్కుల కాంతారావు – వ్యవసాయ సహాయ సంచాలకులు (జిల్లా టెక్నికల్) మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ , రామగిరి వ్యవసాయ అధికారి భూక్య మోహన్ , ముత్తారం వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మరియు మంథని పరిధిలోని సమస్త వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

– తహసిల్దార్ బషీరుద్దీన్

సూర్య జూలపల్లి



ఓటు హక్కును ప్రతి పౌరుడు విధిగా సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. మండలంలోని వడ్కాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమంలో భాగంగా రానున్న లోకసభ ఎన్నికలలో ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ బషీరుద్దీన్ మాట్లాడుతు భారతదేశంలో ఓటు హక్కు ద్వారానే రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఓటు ను వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య సమాజంలో ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు అని, ఇది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అన్నారు. పౌరులు తమను ఎవరు పరిపాలించాలో మరియు వారు ఎలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుందని, ఓటు వేయగల సామర్థ్యం హక్కు మాత్రమే కాదు, బాధ్యత ఇది పౌరులందరి వాణిని వినిపించేలా వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుందని వక్తలు తెలిపారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటరు తమ యొక్క ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి కిరణ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్,పంచాయతీ కార్యదర్శి, బూత్ స్థాయి అధికారులు, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**- విలేకరుల సమావేశంలో మంథని కాంగ్రెస్ పార్టీ నేతల ధ్వజం**

**సూర్య, మంథని**

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు మతిభ్ర మించి మాట్లాడుతున్నట్లుగా అర్థం అవుతోందని మంథని కాంగ్రెస్ పార్టీ నేతలు విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. 2014 టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2015లో కొత్త ఇసుక పాలసీని అమలు చేయడం జరిగిందని,ఎన్ని టైర్లతో ఎంత లోడ్ పోవాలో టీఎస్ఎండిసీ ఆధ్వర్యం లో నిబంధన తయారు చేయడం జరిగింది అని అన్నారు. ఇసుక మాఫియా నడిపిన చరిత్ర మీదే అని, ఇసుక లారీలు ఇష్టరాజ్యాంగ నడిపించి ప్రజలకు హాని కలుగజేసి, ఎంతోమంది నిరుపే దలు ఆక్సిడెంట్లకు గురయ్యారన్నారు. 2017లో నిజాయితీపరుడైన అప్పటి కాటారం సి.ఐ. శంకర్ రెడ్డి ఒకే రోజు పదుల సంఖ్యలో లారీలను ఆపితే అన్ని దొంగ లారీలు, దొంగ రసీదులు అని తెలిపిన తర్వాత కేసులు నమోదు చేస్తే అట్టి నిజాయితీ పరుడైన సిఐ శంకర్ రెడ్డి ని ట్రాన్స్ఫర్ చేపించిన ఘనత నీదని, ఆనాటి ఇసుక మాఫియాకు ఆద్యుడు,ఆరాధ్యుడు నువ్వే అన్నారు. మా ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలే అయిందని, మా ప్రభుత్వం వచ్చేసరికి అన్ని క్వారీలు బంద్ అయి రెండు క్వారీలు మాత్రమే నడుస్తున్నవి, అవి కూడా ఓవర్ లోడ్ లేకుండా టిఎస్ఎండిసి పరిధిలో మాత్రమే నడుస్తున్నాయని మీరు నిజ నిర్ధారణ చేసి మాట్లాడాలని హితవు పలికారు. పాడై పోయిందన్న మంథని పెద్దపల్లి రోడ్డు ఒక సంవత్సరం కింద రోడ్డు వేశారని, ఆ రోడ్డు కూడా నాణ్యత లేకుండా కమిషన్లకు కక్కుర్తి పడి శ్రీ లక్ష్మి కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ మల్క రాజేశం పటేల్ దగ్గర కోట్లాది డబ్బులు దండుకున్న కారణంగా అతడు నాణ్యత లేని రోడ్లు వేస్తే ఇప్పుడు డ్యామేజ్ అయినవని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. టి ఎస్ ఎం డి సి రూపొందించిన నిబంధన ప్రకారం 20 టైర్లు గల వెహికల్ యొక్క కెపాసిటీ 32 టన్నులు మాత్రమే అనుమతి ఉంటుంది కానీ బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు కర్ మాట్లాడుతూ 80 టన్నులు 100 టన్నులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నా రు. ప్రజల ఎన్నికల్లో బుద్ధి చెప్పినా కూడా అధికార దాహం తగ్గడం లేదని అర్థమవుతుంది, 2018 లో ఎమ్మెల్యే గా ఓడిపోయిన ఇంకా అతని యొక్క మహేంద్ర తార్ 1111 వాహనానికి ఎమ్మెల్యే స్టిక్కర్ పెట్టుకొని ,హత్య కేసులో నిందితుడిగా ఉండి రెండున్నర ఏండ్లు చర్లపల్లి జైల్లో అండర్ ట్రయల్ ఖైదీ గా ఉన్న తన మేనల్లుడు బిట్టు శ్రీనివాస్ అలియాస్ తులసిగారి శ్రీనివాస్ ఆ వాహనాన్ని వాడుతూ ఎన్నికల కోడ్ సమయంలో కూడా ప్రజల్లో భయాన్ని కలిగిస్తూ గ్లాస్ కు బ్లాక్ ఫిలిమ్ లతో బయట తిరుగుతున్నాడు. మాటి మాటికి నా గన్మెన్లను తీసేస్తారు, నన్ను హతమారుస్తారు అనడం హాస్యాస్పదం అని అన్నారు. నువ్వు చేసిన తప్పిదమే రక్తపాతాన్ని సృష్టించి నీ మీద, నీ ద్వారా ఇద్దరి దారుణంగా హత మార్చిన చరిత్ర మీదే అన్నారు. అభివృద్ధి పనులు అంటూ పేరుకే తప్ప కమిషన్లు తీసుకుని నాణ్యతలేని రోడ్డు వేయడం జరిగిందని సుందరీకరణ కింద బొక్కలవాగు పనులు కమిషన్ తీసుకోవడం వరకే జరిగిందని పనులు మాత్రం కాలేదు పనులు బూడిద జల్లినట్టు మాత్రమే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ఎలా అయితే లూటీ చేశారో మన మంథని మున్సిపాలిటీలో కూడా అన్ని అప్పులు కుప్పలుగా కూరుకపోయి ఉన్నాయని, కరెంట్ బిల్లు గాని, డీజిల్ బిల్లు గాని, రిక్షాల పంచర్ల కొట్టు వద్ద కూడా లక్షల బిల్లులు బకాయిలుగా ఉన్నాయి అని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి - సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వి. కె.రవి,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా హోమం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవ సందర్భంగా మంగళవారం హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కర్ర భగవాన్ రెడ్డి, కదాసి యాదగిరి, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా నేడు జరిగే సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో మండలంలోని ప్రజలు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరారు.

## సీఎం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన సిఎస్ఆర్

**సూర్య, మల్లాపూర్**



షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి వినూత్న పద్ధతుల్లో కృషి చేసిన చెన్నమనేని శ్రీనివాస్ రావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికయ్యారు. ఈ సందర్భంగా రైతుల పోరాటాన్ని గుర్తించి ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి కమిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు

# కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ దివాకర్ - చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్లపైఅన్ని శాఖ అధికారులతో సమీక్ష**

**సూర్య, మల్యాల**

కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవము లకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించా లని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. మంగళ వారం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవ ముల ఏర్పట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుండి 24 వరకు జరిగే కొండగట్టుచిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను సకాలంలో సమన్వయంతో నిర్వహిం చాలని అన్నారు. ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో అధిక ప్రాధాన్యత కల్పించా లని, అందుకు ఎక్కువ మొత్తంలో చలివేంద్రాలను భక్తులు వెళ్ళే దారుల వెంబడి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల సందర్భం గా వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యంకు 7 వాహన పార్కింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు, ఆయా ప్రాంతాలలో నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తూ త్రాగునీటి వసతి కల్పించాలని, రాత్రి వేళల్లో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా దీక్షల్లో ఉన్న భక్తులు కాలి నడకన వచ్చే వారికి ఉపశమనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. భక్తుల మాల ధారణ తీసివేయడం, కేశ ఖండన ప్రాంతాలు, కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. 3 కేశ ఖండన ప్రాంతాలు, 125 షవర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 50 సిసి టీవీలతో పాటు మరో 50 అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు 50 చలివేంద్రాలను దేవాలయ ప్రాంగణం, సరిహద్దు, కాలి నడకన వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 6 మెడికల్ క్యాంపులను, 2 అంబులెన్సులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరంతర పారిశుద్ధ్యం నిర్వహించడానికి 380 మంది పారిశుద్ధ్య పనివారిని నియమిస్తున్నామని తెలిపారు. కోనేరులోని నీటినీ శుభ్రపరచాలని తెలిపారు. పోలీస్ కంట్రోల్ రూం, మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి రాత్రి వేళల్లో కాలి నడకన వచ్చే భక్తులకు ముందస్తు జాగ్రత్తలో భాగంగా రేడియం స్టిక్కర్లను అందించడం జరుగుతుందని తెలిపారు. అత్యవ సర సమయాల్లో వినియోగించుకోవడానికి 2 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. పారిశుధ్య పనులకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్ర మాల నిర్వహణ బాధ్యత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి, డిప్యూటీ సి.ఈ.ఓ.ల ఆధ్వర్య ంలో నిర్వహించడం జరుగుతుందని, భక్తులు ప్రసాదం కొనుగోలుకు ఎక్కువ మొత్తంలో కౌంట ర్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికా రులను ఆదేశించారు ఈ కార్యక్రమంలోజగిత్యాల ఆర్డిఓ పి. మధుసూధన్, డిఎస్పీ రఘు చందర్, ఆలయ ఈ.ఓ. ఏ. చంద్ర శేఖర్, మల్యాల తహసిల్దార్ మునిందర్ మల్యాల ఎంపీడీవో స్వాతి మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక మల్యాల సిఐ నీలం రవి ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు

# పంటలకు నీళ్లు అందడం లేదు అనేది పచ్చి అబద్ధం

**- రైతు కంటి నుండి కన్నీరు వస్తే ఎవరిని వదిలిపెట్టేది లేదు**

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**



బీఆర్ఎస్ పార్టీ రైతులు పండించే పంటలకు నీళ్లు అందడం లేదు అంటూ గత కొన్ని రోజులుగా చేస్తున్న ప్రచారాలు పచ్చి అబద్ధమని, నేడు రైతులు పండించిన పంట చేతికి వచ్చిన సందర్భంలో వారు ఎంతో సంతోషంగా ఉన్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేతలు కొన్ని రోజులుగా పంటలకు నీళ్లు రావడం లేదు అంటూ మాయమాటలు చెప్పి అబద్ధాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై వారి అక్కసు వెళ్లగక్కారని అన్నారు. పెద్దపల్లి జిల్లాతో పాటు రామగుండం నియోజకవర్గంలో గతంలో మాదిరిగా చివర ఆయకట్టు వరకు నీళ్లు అందించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్త శుద్ధి తో పని చేస్తుందనే వాస్తవ విషయాలను రైతులు, ప్రజలు గమనించాలని కోరారు. ప్రస్తుతం వరి కోతలు మొదలు కావడం జరిగిందని, ఐకేపీ, పీపీసీ, కేంద్రాల్లో వడ్లు కొనుగోళ్లు సైతం ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే సంబంధిత అధికారులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కయి తాలు, తరుగు పేరిట రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రభుత్వం, ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హెచ్చరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ఇట్టి విషయాన్ని తెలియజేస్తున్నారని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతు సంతోషంగా ఉండాలని, రైతు కంటి నుండి కన్నీరు పెట్టించాలని చూస్తే ఎవరిని వదిలి పెట్టేది లేదని, అవసరమైతే ప్రభుత్వం చట్ట పరిధిలో అట్టి వారిపై చర్యలు తీసుకొని జైలుకు పంపించడం జరుగుతుందని మరో మారు ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రతి గ్రామం లో కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులు ఏమైనా ఇబ్బందులకు గురి అవుతున్నారా అనే విషయాలను తెలుసుకొని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# సీఎంను రేవంత్ రెడ్డిని కలిసిన గల్ఫ్ కార్మిక నాయకుడు

**- జంగిడి మధు..**

**సూర్య, బోయినపల్లి**

గల్ఫ్ భరోసా కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు హైదరాబాదులో తాజ్ హోటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లను కలిసిన గల్ఫ్ కార్మిక రాష్ట్ర నాయకులు జంగిడి మధు. గల్ఫ్ కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి గల్ఫ్ కార్మికునికి కాంగ్రెస్ భరోసా ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ రాష్ట్ర నాయకులు జంగిడి మధు, మంద భీమ్ రెడ్డి, గల్ఫ్ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల జీవితాలు ఆదర్శప్రాయం

**- ఆచార్య మల్లేశ్ సంకాసాల - శాతవాహన విశ్వవిద్యాలయం లో 16 -4 -2024న మహనీయుల జయంతోత్సవాలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహనీయుల జీవితాలు ఆదర్శప్రాయం ఆచార్య మల్లేశ్ సంకాసాల అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో 16 -4 -2024న మహనీయుల జయంతోత్సవాలు%బాజ/రూ, దీజ, చీరూ% సెల్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ లైబ్రరీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. సభా అధ్యక్షత వహించిన రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్ మాట్లాడుతూ దేశమంతా మహనీయుల జయంతులను జరుపుకోవాలని వారి సేవలను గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకశాల మాట్లాడుతూ మహనీయుల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి ఆలోచనా విధానాలను మన జీవితానికి అన్వయించుకొని సమాజంలోని అసమానతలను నిర్మూలించాలని సమ సమాజ నిర్మాణానికి మార్గాలు కల్పించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆచార్య అడప సత్యనారాయణ ఉస్మానియా విశ్వవిద్యాలయం మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో అత్యంత ప్రభావశీలి, దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఎదుర్కొన్న పరిస్థితులు మరియు ఆయన భారతదేశానికి చూపిన మార్గదర్శనాన్ని ముందుకు తీసుకు వెళ్ళడమే మహనీయులకు మనమిచ్చే గౌరవం అని అన్నారు. ఆచార్య గోన నాయక్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడమే ధ్యేయంగా పూలే దంపతులు జీవించారని మహిళలకు విద్యా అందించాలని అకుంఠిత దీక్షతో పనిచేశారని మహిళా సాధికారణ కొరకు పోరాటం చేశారన్నారు. ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కే పద్మావతి మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లతో దేశం ముందుకు వెళుతుందని అందరికీ సమాన అవకాశాలు రిజర్వేషన్ల వల్లనే వచ్చాయని అన్నారు. జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ మహనీయులంతా దేశ ప్రగతి కోసం సామాజిక న్యాయం కోసం అనేక రుగ్మతలను రూపుమాపడం కోసం ముందుండి సేవ చేశారని వారిని విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకొని కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎం సరసిజ, ఆర్ట్స్, సైన్స్ కామర్స్ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కే తిరుపతి, డి విజయ ప్రకాష్, డి విజయ్ కుమార్, శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణ కళాశాలల ప్రిన్సిపల్స్ అధ్యాపకులు, మరియు విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల పని వేళలు మార్చండి

**- ఈ నెల 24న యూనియన్ సర్వసభ్య సమావేశం - టీబీజీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డి**

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి ఉపరితల గనులు, వర్క్ షాప్ లలో పనిచేస్తున్న కార్మికుల పని వేళలు మార్చాలంటూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేత మిర్యాల రాజిరెడ్డి యాజమాన్యాన్ని కోరారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ఓపెన్ కాస్ట్ గనుల్లో పని చేస్తున్న కార్మికులకు ఎండ దెబ్బ తగిలి తీవ్ర అనారోగ్యాలకు గురయ్య ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీల్లో పనిచేసే కార్మికుల సౌకర్యం ఉండేవిధంగా మధ్యాహ్న సమయంలో ఏసీ రెస్ట్ షెల్టర్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎండ నుండి ఉపశమనం కలిగే విధంగా రెండవ మజ్జిగ ప్యాకెట్ ను కార్మికులకు అందించాలని, సింగరేణి కార్మికుల వ్యక్తిగత వివరాలను కంప్యూటరీకరణ చేసిన అనంతరం కూడా మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ హాస్పిటల్ పంపించేవారిని సిఫారసు పేరుతో గుర్తింపు పత్రాలు కావాలని తిప్పుకోవడం తక్షణమే మానుకోవాలని, కార్మికులు కోరిన కార్పొరేట్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం పంపించాలని సింగరేణి సిఅండ్ఎండి ని విజ్ఞప్తి చేశారు. కార్పోరేట్ ఆసుపత్రి వైద్యులు సిఫారస్సు చేసిన మందులను మాత్రమే రోగులకు ఇవ్వాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి కార్మిక హక్కులను సాధించడంలో గడిచిన రెండు దశాబ్దాలుగా విశేష కృషిచేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 24న గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరగబోయే యూనియన్ సర్వసభ్య సమావేశంలో దాదాపు 500 మంది ప్రతినిధులు, 11 డివిజన్ లకు చెందిన ముఖ్య ప్రతినిధులు హాజరవుతారని వెల్లడించారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను రాజిరెడ్డి ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, వడ్డేపల్లి శంకర్, శేషగిరి, పోలాడి శ్రీనివాసరావు, అంజయ్య, సురేందర్, మల్లేష్, తిరుపతి, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రాజకీయ రంగు

**- కలిసి మొక్కిన దేవుడు కొందరి వాడా - వైష్ణవులకు అప్పగిస్తే చందాలక్కర్లేదు**

**- సోషల్ మీడియాలో పోస్టులు - అయోమయంలో ప్రజలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

మండల కేంద్రంలో వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణం రోజురోజుకు రాజకీయరంగు పులుముకుంటున్నది. ఏండ్ల నుంచి కొలువైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి పురాతన ఆలయం స్థానంలో నూతన ఆలయ నిర్మాణం చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఇందుకోసం సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో వై.వి సుబ్బారెడ్డి టీటీడీ ద్వారా రూ. 3 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. రెండు దఫాలుగా రూ.1.80 కోట్లు, 1.20 కోట్లు మంజూరు కాగా కాంట్రిబ్యూషన్ రూ. 1.20 కోట్లు కట్టాల్సి ఉండగా ఈ లోగా ప్రభుత్వం మారింది. అంతకు ముందే కొద్ది నెలల ఆలయ కమిటీ కూడా మారింది. దీంతో ఎవరికి తోచినట్లు వారు ఆలయ కమిటీ నిర్మాణంలో తమ ప్రాభల్యాన్ని నిరూపించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం రెండవసారి మంజూరైన రూ. 1.20 కోట్లకు రూ. 30 లక్షలు కాంట్రిబ్యూషన్ కట్టాలని నూతన ఆలయ కమిటీ నిర్ణయించుకొని చందాలు వసూలు చేయాలని మొదలు పెట్టారు. గ్రామ పెద్దలు ఎవరికి తోచినంత వారు చందాలు ఇస్తున్నప్పటికీ నిర్మాణానికి సరిపోయేంత డబ్బులు వస్తాయా అనే మీమాంస భక్తుల మొదలైంది. దీంతో గుడి నిర్మాణం వైష్ణవులకు అప్పగిస్తే మొత్తం వారే ఖర్చు భరించి పూర్తి చేస్తారు అని మరో వర్గం సోషల్ మీడియాలో పోస్టులు చేయించారు. ఇప్పటివరకు ఆలయంలో అన్ని వర్గాల భక్తులు పూజలు చేసుకునే పరిస్థితి ఉండేది. వైష్ణవులు అనే పదం బయటకు రాగానే శైవులెవరు, నిర్మాణం చేయించే వర్గాలెవరని గ్రామస్తులు ఆరా తీయడం మొదలుపెట్టారు. ఇప్పటివరకు అన్ని వర్గాల చేత మొక్కులు చెల్లించుకునే వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణం అందరి సహకారంతో నిర్మాణం చేయాలనుకున్న తరుణంలో వైష్ణవుల పేరిట చేసిన ఆఫర్ పై చందాలు వసూలు చేస్తున్న వారు గుర్రుగా ఉన్నారు. ఎవరికివారుగా తమదే పై చేయి ఉండాలని, నిర్మాణం తాము చేయించామని చెప్పుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలని భక్తులు బాహటంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# మూడోసారి ప్రధానమంత్రి మోడీ కాయం

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గాగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచారం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ రాంగోపాల్ రెడ్డి, చిగురుమామిడి మండల కోఆర్డినేటర్ అమరనేని ప్రదీప్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో పర్యటన చేస్తున్న సందర్భంగా ప్రచారంలో అనేకమంది నరేంద్ర మోడీ మా ఓటు అని ప్రజలు అంటున్నారు గడిచిన ఐదు సంవత్సరాల్లో గౌరవ నరేంద్ర మోడీ భారత దేశ ప్రజలకు గత ఎన్నికల్లో హామీలు ఇచ్చారో మరియు ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఏ విధమైన హామీలు ఇస్తాము అని సంకల్ప పథకం ద్వారా నిన్ననే ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం జరిగింది. ఇవేమీ కూడా గమనించకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోడీ, మరియు బండి సంజయ్ వస్తున్న ఆదరణ,ప్రజల మద్దతులను చూసి ఓర్వలేక స్థానిక నాయకులు అర్థరహితంగా మీడియా ద్వారా మాట్లాడడం భారతీయ జనతా పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం. గత రెండు సంవత్సరాలుగా పేదలకు ఉచిత బియ్యం ఇస్తున్నారు మోడీ మరియు నిన్ననే మరో ఐదు సంవత్సరాలు కూడా ఉచిత బియ్యం పథకాన్ని పొడిగించడం జరిగింది, డిజిటల్ ఇండియా ద్వారా అనేకమందికి ఉపాధి దొరికింది, జన్ ధన్ ఖాతాలు తీయడం ద్వారా ప్రతి పేద మహిళలకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అని అన్నారు. చిగురుమామిడి మండల ఎన్నికల కోఆర్డినేటర్ అమరనేని ప్రదీప్ మాట్లాడుతూ భారతదేశాన్ని ఐదవ ఆర్థిక దేశంగా తీసుకుపోవడంలో నరేంద్ర మోడీ ఎంతో ప్రయత్నం చేశారు ఇప్పుడు వచ్చే ఐదేళ్లలో భారతదేశాన్ని మూడవ ఆర్థిక దేశంగా వృద్ధిచేసి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి వారికి మన మండలంలో అత్యధిక ఓట్లు వేసి బండి సంజయ్ గెలుపు ద్వారా మరోసారి మోదీ ప్రధానమంత్రి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బూతు అధ్యక్షులు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,బొమ్మ, బరిగేల రమేష్ ఆరేళ్ల తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కై భారీ విరాళం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 24న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. తన వంతు ఆర్థిక సహాయాన్ని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి అందజేయాలనే ఉద్దేశంతో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంజాల సునీత రాజు 1,51,116 రూపాయలను గౌడ కులస్తులకు మంగళవారం అందజేశారు. ఈ విరాళం అందజేతలో గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓడేడు గ్రామాన్ని సందర్శించిన డిపిఓ ఆశా లత

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామాన్ని మంగళవారం డిపిఓ ఆశా లత సందర్శించారు. గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ గురించి పరిశీలించి డ్రైనేజీ ఎప్పటికప్పుడు పూటిక తీస్తూ నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని నీటి సమస్య ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వేణుమాధవ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి స్వప్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.